# జనం రిపోర్టర్
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను.
ఆంధ్ర, తెలంగాణలో వెలువడుతున్న జనం రిపోర్టర్ దినపత్రికకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల రిపోర్టర్స్, కంట్రీబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
తెలుగు భాషపై అవగాహన, వార్తలు వ్రాయుగల సత్తా ఉన్న కొత్త వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
మరిన్ని వివరములకు: www.janamreporter.com
9398156948

సంపుటి : 01 సంచిక : 155 ఎడిటర్ : మార్పు సాయికుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ గురువారం - 26 - సెప్టెంబర్- 2024
Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

## బద్లాపూర్ రేపిస్ట్ ఎన్‌కౌంటర్..

తప్పించుకునే ప్రయత్నంలో పోలీసుల చేతిలో హతం

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన బద్లాపూర్ లైంగికదాడి ఘటన



బద్లాపూర్ అత్యాచార నిందితుడు అక్షయ్ షిండే (24) పోలీసుల కాల్పుల్లో మిగతా..2లో

## వక్ఫ్ జేపీసీకి 1.2 కోట్ల మెయిల్స్

విశేష స్పందన వచ్చింది: రిజిజు



బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ నేతృత్వంలోని జేపీసీకి ఏకంగా 1.2 కోట్ల ఈ మెయిల్స్ వచ్చాయని వెల్లడించారు. మిగతా..2లో

## యువతను జిహాద్‌కు సిద్ధం చేస్తున్న సంస్థపై కేసు

11 చోట్ల ఎన్ఐఏ దాడులు



ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో నిషేధించబడిన హిజ్బ్ ఉత్ తహ్రీర్ సంస్థపై జాతీయ దర్యాప్తు సంస్థ కీలక చర్యలు తీసుకుంది. మిగతా..2లో

## రెండ్రోజుల్లో ఆ రైతులకు ఎకరాకు రూ.10 వేలు అందిస్తాం



- వరద ప్రభావిత ప్రాంతాల్లో రేవంత్ రెడ్డి పర్యటించారన్న మంత్రి
- రైతులను ఆదుకోవడానికి ఎకరాకు రూ.10 వేలు ఇస్తామన్న మంత్రి
- రెండు రోజుల్లో తొలి విడతగా ఈ మొత్తం ఇస్తామన్న పొంగులేటి

వరద ప్రభావిత ప్రాంతాల్లోని రైతులకు ఎకరాకు రూ.10 వేలు అందిస్తామని, వీటిని మరో రెండ్రోజుల్లో ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలకు ప్రజలు అల్లాడిపోయారన్నారు. పంట నీట మునిగి రైతులు నష్టపోయారన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం రేవంత్ రెడ్డి మిగతా..2లో

## జగన్.. తిరుమల ఎందుకు వెళ్లావు?


హిందూ సంప్రదాయాలపై నమ్మకంలేనపుడు సీఎం హెూదాలో జగన్ తిరుమలకు ఎందుకు వెళ్లినట్లు అంటూ ఏపీ సీఎం చంద్రబాబు ట్విట్టర్ వేదికగా మండిపడ్డారు.

తిరుమలలో డిక్లరేషన్ ఎందుకు ఇవ్వలే జగన్

గతంలో జగన్ తిరుమల పర్యటనను ప్రస్తావిస్తూ.. హిందూవేతరులు శ్రీవారి దర్శనానికి వెళ్లినపుడు ముందుగా డిక్లరేషన్ ఇవ్వడం సంప్రదాయమని, అందరూ దానిని పాటిస్తారని గుర్తుచేశారు.

సంప్రదాయాలపై నమ్మకం ఉంటే డిక్లరేషన్ ఇవ్వాల్సిందని వ్యాఖ్య

శ్రీవారి భక్తుల మనోభావాలను కించపరిచారంటూ మండిపాటు



హిందూ సంప్రదాయాలపై నమ్మకంలేనపుడు సీఎం హెూదాలో జగన్ తిరుమలకు ఎందుకు వెళ్లినట్లు అంటూ ఏపీ సీఎం చంద్రబాబు ట్విట్టర్ వేదికగా మండిపడ్డారు. గతంలో జగన్ తిరుమల పర్యటనను ప్రస్తావిస్తూ.. హిందూవేతరులు శ్రీవారి దర్శనానికి వెళ్లినపుడు ముందుగా డిక్లరేషన్ ఇవ్వడం సంప్రదాయమని, అందరూ దానిని పాటిస్తారని గుర్తుచేశారు. అయితే, క్రిస్టియన్ అయిన జగన్ మాత్రం డిక్లరేషన్ ఇవ్వకుండానే శ్రీవారిని దర్శించుకున్నాడని మండిపడ్డారు. శ్రీవారి భక్తుల మనోభావాలను కించపరిచారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో దేవాలయాల్లో జరిగిన ఘటనల పట్ల జగన్ నిర్లక్ష్యంగా వ్యవహరించారని అన్నారు."వెంకటేశ్వర స్వామిపై నమ్మకం ఉన్న అన్యమతస్థులు కూడా తిరుమలకు వెళ్లొచ్చు. అయితే, ముందుగా శ్రీవారిపై

## రియూనివర్సిటీల నుంచి బయటకొచ్చే ప్రతి విద్యార్థికి ఉద్యోగం రావాలి



- విద్యాశాఖ, నైపుణ్యాభివృద్ధి శాఖలపై మంత్రి లోకేశ్ సమీక్ష
- వర్సిటీల ప్రమాణాలు పెంచాలని సూచన
- ప్రతి వర్సిటీకి లక్ష్యాలను నిర్దేశించాలని స్పష్టీకరణ
- జాబ్ క్యాలెండర్ సిద్ధం చేయాలని ఆదేశాలు

ఆంధ్రప్రదేశ్ లోని యూనివర్సిటీలు, ఇంజనీరింగ్ కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థల నుంచి చదువు పూర్తి చేసుకొని బయటకు వచ్చేసరికి ప్రతి విద్యార్థికి ఉద్యోగం సిద్ధంగా ఉండాలని, ఇందుకు తగ్గట్లుగా వచ్చే విద్యాసంవత్సరం నుంచి కరిక్యులమ్ లో మార్పులు చేయాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి మిగతా..2లో

## టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డిని చంపేశారనే అనుమానం కలుగుతోంది



వేరీజ్?.. ధర్మారెడ్డి.. వివేకా తరహాలో చంపేశారా?

ధర్మారెడ్డి ఎక్కడున్నా బయటకు రావాలన్న బుద్దా వెంకన్న

పొన్నవోలు నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని మండిపాటు

ఆలయాలను అపవిత్రం చేయాలని జగన్ యత్నించారని మండిపాటు

## వైవీ సుబ్బారెడ్డి విచారణకు హాజరు కావాల్సిందే

ప్రకాశ్ రాజ్ ఇష్టం వచ్చినట్టు మాట్లాడొద్దు

తిరుమల లడ్డూ అపవిత్రం అయిందంటే చాలా ఆవేదన కలుగుతోందన్న పవన్

భూమన తిరుమలలో హైడ్రామా చేశారని విమర్శ

పొన్నవోలు మదమెక్కి మాట్లాడారని మండిపాటు

ప్రాయశ్చిత్త దీక్ష. ఇంద్రకీలాద్రి ఆలయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శుద్ధి కార్యక్రమం

శ్రీవారి లడ్డూ కల్తీ ఘటన నేపథ్యంలో పవన్ ప్రాయశ్చిత్త దీక్ష


కనకదుర్గ ఆలయం మెట్లు కడిగి, పసుపు రాసి కుంకుమ బొట్లు పెట్టిన జనసేనాని

తిరుమలలో అక్టోబర్ 1న ప్రాయశ్చిత్త దీక్ష విరమణ



సనాతన ధర్మం జోలికి రావద్దంటూ వైసీపీ నేతలను ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో అపవిత్రం జరిగిందంటే చాలా ఆవేదన కలుగుతోందని చెప్పారు. వైసీపీ నేతలు బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి నిన్న తిరుమలలో హైడ్రామా చేశారని దుయ్యబట్టారు. విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గగుడిలో ఆలయ మెట్లను మిగతా..2లో

## పవన్‌కు ఆ నమ్మకం ఉందా? సనాతన ధర్మం మీద ఈ ఉపన్యాసాలేంటి?



బాధ్యత గల పదవిలో ఉన్న వ్యక్తి తప్పు జరిగితే సరిదిద్దాలి. అంతేగానీ విషయాన్ని పక్కదారి పట్టించేలా వ్యవహరించకూడదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు పోతిన వెంకట మహేష్ చురకలు అంటించారు.

గుంటూరు: బాధ్యత గల పదవిలో ఉన్న వ్యక్తి తప్పు జరిగితే సరిదిద్దాలి. అంతేగానీ విషయాన్ని పక్కదారి పట్టించేలా వ్యవహరించకూడదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు పోతిన వెంకట మహేష్ చురకలు అంటించారు. మంగళవారం ఉదయం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ పాయింట్ నుంచి ఆయన మీడియాతో మాట్లాడారు.లడ్డూలో కల్తీ జరగలేదని స్వయంగా మంత్రి నారా లోకేష్ ట్వీట్ చేశారు. నెయ్యి ట్యాంకర్లను మిగతా..2లో

## చొరబాటుదారులపై అమిత్ షా వ్యాఖ్యలు

- కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై బంగ్లాదేశ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.
- బంగ్లాదేశ్ సోమవారం ఆయన వ్యాఖ్యలపై నిరసన తెలిపింది.
- అమిత్ షా.. బంగ్లా జాతీయులపై చేసిన వ్యాఖ్యలు అత్యంత విచారకరమని పేర్కొంది.



ఢాకా: కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై బంగ్లాదేశ్ తీవ్ర అభ్యంతరం మిగతా..2లో

## తిరుమల శ్రీవారిని అప్రతిష్ఠపాలు చేస్తున్నారు



తిరుమల శ్రీవారిని అప్రతిష్ఠపాలు చేస్తున్నారని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు.

తిరుమల లడ్డూ వివాదం పై ఆయన స్పందించారు.

తిరుమల శ్రీవారిని అప్రతిష్ఠపాలు చేస్తున్నారని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. తిరుమల లడ్డూ వివాదం పై ఆయన స్పందించారు.నెయ్యి కల్తీ ఘటనపై మిగతా..2లో

## కాంగ్రెస్ నేతలు నన్ను అభినందిస్తున్నారు

ఈ ముఖ్యమంత్రి మొద్దునిద్ర వీడేదెప్పుడు?.. కాంగ్రెస్ సర్కారు వైద్యవిద్య ప్రవేశాలు చేసేదెప్పుడు?

అమృత్ కుంభకోణం బయటపెట్టినందుకు మెసేజ్‌లు వస్తున్నాయి

'అమృత్'అంశంలో రేవంత్‌రెడ్డి, బీజేపీ కుమ్మక్కు బయటపడింది

సునీతా లక్ష్మారెడ్డి ఇంటిపై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

'ఎక్స్'లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్: కారు గుర్తుపై గెలిచిన పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. దీంతో బీఆర్ఎస్ దిద్దుబాటు చర్యలు చేపట్టింది. ఎమ్మెల్యేలు పార్టీ వీడిన నియోజకవర్గాలపై ఆ పార్టీ దృష్టి పెట్టింది. ఈ క్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ నేతలకు మాజీ మంత్రి, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నుంచి పిలుపొచ్చింది. కాసేపట్లో తెలంగాణ భవన్‌లో శేరిలింగంపల్లి నేతలతో ఆయన భేటీ కానున్నారు.అరికెపూడి గాంధీ పార్టీ మారిన నేపథ్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంపై మిగతా..2లో

# రెండ్రోజుల్లో ఆ రైతులకు ఎకరాకు రూ.10 వేలు అందిస్తాం

మొదటి పేజీ తరువాయి

పర్యటించారని గుర్తు చేశారు. రైతులను ఆదుకోవడానికి ఎకరాకు రూ.10 వేలు ఇస్తామని సీఎం హామీ ఇచ్చారని, వాటిని త్వరలో ఇస్తామన్నారు.కేంద్ర బృందం పరిశీలించి వెళ్లిందని, కానీ ఇప్పటి వరకు ఒక్క రూపాయి రాలేదన్నారు. రైతులకు పంట నష్టపరిహారంగా మొదటి విడతలో రూ.10 వేలు ఇస్తామన్నారు. తాము రైతులను ఆదుకోవడానికి చూస్తున్నామని, కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పట్ల కపట ప్రేమ చూపిందని ఆరోపించారు. మిషన్ భగీరథ పేరుతో నాటి ప్రభుత్వ పెద్దలు లక్షల కోట్లు దోచుకున్నారన్నారు. రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదన్నారు.అమృత్ పథకంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని బీఆర్ఎస్ నేతలు ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కేటీఆర్ చేసిన ఆరోపణల్లో ఏమాత్రం నిజం లేదన్నారు. నిరూపించేందుకు తాను సిద్ధమని సవాల్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం ప్రజల కోసమే పని చేస్తోందన్నారు. తెలంగాణలో తమ ప్రభుత్వం ఏర్పడగానే కూలగొట్టాలని బీఆర్ఎస్ నేతలు ప్రయత్నించారని ఆరోపించారు. త్వరలో స్మార్ట్ కార్డులు ఇస్తామని, అవి ఉంటేనే సన్నబియ్యం ఇస్తామన్నారు. ఖరీఫ్ పంట నుంచి సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామన్నారు.

# తిరుమల శ్రీవారిని అప్రతిష్ఠపాలు చేస్తున్నారు

మొదటి పేజీ తరువాయి

ఒక్కొక్కరు ఒక్కో మాట ఎందుకు మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. లడ్డూ తయారీలో వాడిన నెయ్యి కల్తీ జరిగిందని రిపోర్ట్ వచ్చాక రెండు నెలలు ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. చంద్రబాబు హయాంలో వచ్చిన నెయ్యి కల్తీ జరిగితే బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో 18 సార్లు నెయ్యి ట్యాంకర్లు వెనక్కి పంపామని తెలిపారు. నాణ్యతా ప్రమాణాలు పాటించామనడానికి ఇదే నిదర్శనమని చెప్పారు. లడ్డూ తయారీకి వాడిన నెయ్యి కల్తీ జరిగితే విచారణ జరిపి నిందితులను శిక్షించాలని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం పేర్కొన్నారు.

# చొరబాటుదారులపై అమిత్ షా వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

వ్యక్తం చేసింది. బంగ్లాదేశ్ సోమవారం ఆయన వ్యాఖ్యలపై నిరసన తెలిపింది. అమిత్ షా.. బంగ్లా జాతీయులపై చేసిన వ్యాఖ్యలు అత్యంత విచారకరమని పేర్కొంది. ఢాకాలోని భారత డిప్యూటీ హైకమిషనర్‌కు బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తమ నిరసన పత్రాన్ని అందజేశారు. ఇక.. అమిత్ చేసిన వ్యాఖ్యలు తీవ్రమైన బాధ, విచారాన్ని కలిగించాయని అందులో పేర్కొన్నారు.ఈ సందర్భంగా పొరుగు దేశంపై అభ్యంతరకరమైన, ఆమోదయోగ్యం కాని వ్యాఖ్యలు చేయకుండా తమ రాజకీయ నేతలను హెచ్చరించాలని బంగ్లాదేశ్ ప్రభుత్వం భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి.. పొరుగు దేశం జాతీయులకు ఇలా వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయటం ఇరు దేశాల స్నేహపూర్వక పరస్పర గౌరవం, అవగాహన స్ఫూర్తిని దెబ్బతీస్తాయని పేర్కొంది.ఇటీవల జార?ండ్ కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటించిన బంగ్లాదేశ్ జాతీయులపై కీలక వ్యాఖ్యలు చేశారు. జార?ండ్ ప్రజలు బీజేపీ పార్టీని అధికారంలోకి తీసుకువస్తే.. జార?ండ్‌లోకి అక్రమంగా చొరబడిన ప్రతీ బంగ్లాదేశ్ చొరబాటుదారుడిని తలకిందులుగా వేలాడదీసి మరీ గుణపాఠం చెబుతామని అన్నారు. ఈ వ్యాఖ్యలపై బంగ్లాదేశ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది.

# పవన్‌కు ఆ నమ్మకం ఉందా? సనాతన ధర్మం మీద ఈ ఉపన్యాసాలేంటి?

మొదటి పేజీ తరువాయి

వెనక్కి పంపామని ఆయన ప్రకటించారు. ఇక.. అసలు పవన్ కల్యాణ్ ఏం మాట్లాడుతున్నారో అర్థం కాలేదు. అసలు ఆయనకు సనాతన ధర్మం మీద, హిందూ దేవుళ్ల మీద మీకు నమ్మకం ఉందా?.గొడ్డు మాంసం తినొచ్చని ఒకసారి పవనే అంటారు. అలాంటిది సనాతన ధర్మం గురించి ఉపన్యాసాలు ఇవ్వడం ఏంటి?. పవన్ చేస్తున్నది ప్రాయశ్చిత దీక్ష కాదని.. రాజకీయ దీక్ష అని ఎద్దేవా చేశారు. టీటీడీ దేవాలయాలకు వెళ్లలేని పవన్..సనాతన ధర్మం గురించి మాట్లాడుతుండడం విడ్డూరంగా ఉందని మహేష? అన్నారు. బాధ్యత గల పదవిలో ఉన్న వ్యక్తి తప్పు జరిగితే సరిదిద్దాలని, పవన్ మాత్రం మత విశ్వాసాలు అడ్డుపెట్టుకుని విద్వేషాలు రెచ్చగొడుతున్నారని పోతిన మహేష్ మండిపడ్డారు.పవన్ ప్రాయశ్చిత దీక్ష చేయాలనుకుంటే చేయొచ్చు. అసలు ఆ దీక్ష ఎందుకు చేస్తారో ఆయనకుకు తెలుసా?. తప్పును క్షమించమని చేస్తారు. జానీ మాస్టర్ ఓ మైనర్‌పై అఘాయిత్యం చేసినందుకు పవన్ ప్రాయశ్చిత దీక్ష చేయాలి. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నందుకు.. పవన్ ప్రాయశ్చిత దీక్ష చేయాలి. రాష్ట్రంలో దాడులు కొనసాగుతున్నందుకు.. పవన్ ప్రాయశ్చిత దీక్ష చేయాలి. మీ ఎమ్మెల్యే పంతం నానాజీ ఓ దళిత వైద్యుడిపై దాడి చేసినందుకు ప్రాయశ్చితంగా దీక్ష చేయాలి. చంద్రబాబు తప్పు చేసినందుకు పవన్ ప్రాయశ్చిత దీక్ష చేయాలి. హిందువుల మనోభావాలతో ఆటలాడితే వెంకటేశ్వరస్వామి చూస్తూ ఊరుకోరు అని మహేష్ అన్నారు.

# బద్లాపూర్ రేపిస్ట్ ఎన్‌కౌంటర్..

మొదటి పేజీ తరువాయి



మృతి చెందాడు. మహారాష్ట్రలోని థానే జిల్లా బద్లాపూర్‌లోని ఓ పాఠశాలలో నర్సరీ చదువుకుంటున్న నాలుగేళ్లున్న ఇద్దరు చిన్నారులపై అదే స్కూల్‌లో స్వీపర్‌గా పనిచేస్తున్నఅక్షయ్ షిండే అత్యాచారానికి పాల్పడ్డినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనమైంది. ఈ కేసులో అరెస్ట్ అయిన అక్షయ్‌ను అతడి నుంచి విడిపోయిన రెండో భార్య పెట్టిన కేసులో విచారించేందుకు జైలు నుంచి తీసుకెళ్తుండగా పోలీసుల నుంచి తప్పించుకునే క్రమంలో వారి తూటాలకు బలయ్యాడు.పోలీసుల కథనం ప్రకారం.. తనపై అసహజ లైంగిక దాడికి పాల్పడ్డాడంటూ షిండేపై గతవారం ఆయన రెండో భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనను లైంగికంగా వేధింపులకు గురిచేసినట్టు ఆరోపించింది. ఈ కేసులో అతడిని ప్రశ్నించేందుకు నిన్న సాయంత్రం 5.30 గంటల సమయంలో తలోజా జైలు నుంచి తమ కస్టడీలోకి తీసుకున్నారు. అక్కడి నుంచి పదిమంది పోలీసుల భద్రతతో బద్లాపూర్‌కు తీసుకెళ్తుండగా ముంబ్రా బైపాస్ వద్ద వ్యానులో ఉన్న పోలీసు నుంచి తుపాకి లాక్కుని కాల్పులు ప్రారంభించాడు. ఓ ఏఎస్సై కాలులోకి బులెట్లు దూసుకెళ్లాయి. దీంతో అప్రమత్తమైన మరో పోలీసు నిందితుడిపై కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో నిందితుడితోపాటు పోలీసులు కూడా గాయపడ్డారు. కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన అక్షయ్ ను ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతడు మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. పోలీసు కాల్పుల్లో నిందితుడు మృతి చెందినట్టు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ నిర్ధారించారు.

# వక్ఫ్ జేపీసీకి 1.2 కోట్ల మెయిల్స్

మొదటి పేజీ తరువాయి



పుణె: వక్ఫ్ (సవరణ) బిల్లు-2024పై ఏర్పాటు చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)కి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందని పార్లమెంటరీ వ్యవహారాలు, మైనార్టీ శాఖల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ నేతృత్వంలోని జేపీసీకి ఏకంగా 1.2 కోట్ల ఈ మెయిల్స్ వచ్చాయని వెల్లడించారు. 75,000 మంది తమ వాదనలకు మద్దతుగా డాక్యుమెంట్లను కూడా సమర్పించారని తెలిపారు. బిల్లు సమర్థకులు, వ్యతిరేకులు ఇందులో ఉన్నారన్నారు. వివాదాస్పద వక్ఫ్ (సవరణ) బిల్లును ఈ ఏడాది ఆగస్టు 8న లోక్‌సభలో ప్రవేశపెట్టారు. విపక్షాల అభ్యంతరాల నేపథ్యంలో జేపీసీకి పంపిన విషయం తెలిసిందే. బిల్లుపై అసత్య ప్రచారం చేస్తున్నారని, ముస్లింల ఆస్తులను ప్రభుత్వం లాగేసుకుంటుందని దుష్ప్రచారం చేస్తున్నారని రిజిజు మండిపడ్డారు. వక్ఫ్ ఆస్తుల నిర్వహణ సక్రమంగా జరగాలనేదే ఈ బిల్లు ఉద్దేశమన్నారు.

# కాంగ్రెస్ నేతలు నన్ను అభినందిస్తున్నారు



బీఆర్ఎస్ ఫోకస్ పెట్టింది. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ బలోపేతంపై కేటీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. ఎమ్మెల్యేలు పార్టీ వీడిన నియోజకవర్గాల్లో క్యాడర్‌ను కాపాడుకునే పనిలో బీఆర్ఎస్ పడింది. కొత్త నాయకత్వాన్ని తయారు చేయటంపై బీఆర్ఎస్ కసరత్తు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో వరస సమావేశాలను కేటీఆర్ నిర్వహించనున్నారు. అమృత్ టెండర్లలో రేవంత్‌రెడ్డి మోసాన్ని బయటపెట్టినందుకు కొందరు సీనియర్ కాంగ్రెస్ నేతల నుంచి తనకు అభినందన సందేశాలు వచ్చినట్టు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 'ఎక్స్'లో పేర్కొన్నారు. కానీ రేవంత్‌రెడ్డి అక్రమాలపై బీజేపీ నేతల మౌనం తనకు ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పరిస్థితు లను అధ్యయనం చేసేందుకు వెళ్లిన పార్టీ అధ్య యన బృందం సభ్యులను పోలీసులు అరెస్టు చేయ డాన్ని కేటీఆర్ ఖండించా రు. రాజకీయాలకు అతీ తంగా ప్రజాసంక్షేమం కోసమే స్వయంగా డాక్ట ర్లతో కూడిన తమ పార్టీ ప్రతినిధి బృందం ఆస్పత్రు లను సందర్శిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ఎన్ని పిరికిపంద చర్యలకు పాల్పడినా, ప్రజారోగ్య వ్యవస్థ లోపా లను ఎత్తిచూపుతామని ప్రకటించారు. ప్రభుత్వం నిజాలు దాచని పక్షంలో బీఆర్ఎస్ నిజ నిర్ధారణ కమిటీ దర్యాప్తునకు సహకరించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. పట్టణ పేదలకు ఉచిత వైద్యం అందుబాటులోకి తెచ్చేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 400కు పైగా బస్తీ దవాఖానాలను నడపడం రేవంత్ ప్రభుత్వానికి చేతకావడం లేద న్నారు. ఓ వైపు విష జ్వరాలతో నగరవాసులు నరక యాతన పడుతుంటే, అసమర్థ పాలనలో ఆదుకో వాల్సిన బస్తీ దవాఖానాలకే సుస్తీ చేసిందన్నారు.

### కాంగ్రెస్ గూండాలను అరెస్టు చేయాలి

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డిని కేటీఆర్ ఫోన్‌లో పరామర్శించారు. ఎమ్మెల్యే ఇంటిపై కాంగ్రెస్ గూండాలు దాడి చేసి విధ్వంసం చేసే ప్రయ త్నం చేశారని, సంఘటన వివరాలు, సునీతాలక్ష్మా రెడ్డి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. దాడికి పాల్పడిన కాంగ్రెస్ గుండాలపై పోలీసులు కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి చిల్లర ప్రయత్నాలతో సునీతాలక్ష్మారెడ్డి లాంటి బలమైన నాయకుల మనోస్థైర్యాన్ని దెబ్బతీయలేమనే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గుర్తుంచుకోవాలన్నారు. కాంగ్రెస్ ఎన్ని అరాచకాలకు పాల్పడినా, 60 లక్షల మంది కేడర్ కలిగిన బీఆర్ఎస్ కుటుంబం ప్రతీ ఒక్కరికి అండగా ఉంటుందన్నారు. గత పదేండ్లు పకడ్బందీగా సాగిన ఎంబీబీఎస్, బీడీఎస్ అడ్మిషన్ల ప్రక్రియను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే అస్థవస్థంగా మార్చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎందుకింత గందరగోళాన్ని సృష్టిస్తున్నదని ప్రశ్నించారు. ఈ ముఖ్యమంత్రి మొద్దునిద్ర వీడేదెప్పుడు, కాంగ్రెస్ సర్కారు వైద్యవిద్య ప్రవేశాలు చేసేదెప్పుడని నిలదీశారు. డెడ్‌లైన్ సమీపిస్తున్నా ఈ డైలమాకు తెరదించేదెప్పుడన్నారు. తెలంగాణ బిడ్డలకు స్థానికత విషయంలో అన్యాయం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన 33 జీఓతోనే ఈ సమస్య వచ్చిందని చెప్పారు. అనవసర జీఓ తెచ్చి అడ్మిషన్ల ప్రక్రియను ఆగం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.స్థానికతపై మార్గదర్శకాలు రూపొందించాలని హైకోర్టు ఆదేశిస్తే.. మళ్లీ సుప్రీం తలుపు తట్టారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అత్యున్నత న్యాయస్థానం కూడా తీర్పుచెప్పి నాలుగు రోజులు గడుస్తున్నా వైద్య విద్య ప్రవేశాల్లో ఒక్క అడుగు ముందుకు పడకపోవడం రాష్ట్ర ప్రభుత్వ చేతకానితనం కాకపోతే మరేంటని ఎద్దేవా చేశారు. ఇతర రాష్ట్రాల్లో మెడికల్ అడ్మిషన్ల ప్రక్రియ చివరి దశకు చేరినా.. తెలంగాణలో కనీసం ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో నెలకొన్న ఆందోళనకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.అక్టోబర్ 31లోపు అడ్మిషన్ల ప్రక్రియ పూర్తి చేయకపోతే.. విద్యార్థులకు తీరని నష్టం జరుగుతుందన్న సోయి కూడా ఈ కాంగ్రెస్ సర్కారుకు లేకపోవడం దుర్మార్గమని, క్షమించరాని నేరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లుతెరిచి.. వైద్యవిద్య అడ్మిషన్ల ప్రక్రియను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని తెలిపారు. డెడ్‌లైన్ లోగా పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. తమ పిల్లల్ని డాక్టర్లుగా చూడాలని కలలుగన్న తల్లిదండ్రుల ఆశలపై నీళ్లు జల్లితే సహించేది లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్య వైఖరి వల్ల ఒక్క విద్యార్థికి నష్టం జరిగినా చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డిని చంపేశారనే అనుమానం కలుగుతోంది



టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డి ఏమయ్యారని టీడీపీ నేత బుద్దా వెంకన్న ప్రశ్నించారు. ధర్మారెడ్డి ఎక్కడున్నా బయటకు రావాలని ఆయన కోరారు. వైఎస్ వివేకాను చంపినట్టే ధర్మారెడ్డిని కూడా చంపేశారనే అనుమానం తనకు కలుగుతోందని సంచలన వ్యాఖ్యలు చేశారు. టీటీడీలో ఏం జరిగిందనే విషయాలను ధర్మారెడ్డి బయటకు వచ్చి చెప్పాలని వెంకన్న డిమాండ్ చేశారు. తిరుమల లడ్డూ అంశంపై వైసీపీ నేత పొన్నవోలు సుధాకర్ రెడ్డి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. జగన్ హయాంలో రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నప్పుడు కూడా ఇలాగే కారుకూతలు కూశాడని అన్నారు. ప్రభుత్వం నుంచి జీతం తీసుకుని జగన్ పాలేరులా పని చేశారని విమర్శించారు. నిబంధనలు పట్టించుకోని పొన్నవోలు న్యాయ పట్టా రద్దు చేయాలని... హైకోర్టు సుమోటోగా తీసుకుని పొన్నవోలుపై విచారణ జరపాలని కోరారు. ఇంకోసారి పిచ్చిపిచ్చిగా వాగితే బుద్ధి చెపుతామని హెచ్చరించారు.భూమన కరుణాకర్ రెడ్డి తిరుమల కొండపై నిన్న డ్రామా ఆడారని బుద్దా మండిపడ్డారు. తాను హిందువు అని చెప్పుకుంటున్న భూమన... వాళ్ల ఇంట్లో క్రైస్తవ పద్ధతిలో పెళ్లి చేయలేదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్న ఆలయాలను అపవిత్రం చేయడానికి జగన్ ప్రయత్నించారని అన్నారు. ముంబై హీరోయిన్ జెత్వానీ కేసులో సస్పెండ్ అయిన ముగ్గురు ఐపీఎస్ అధికారులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. తిరుమల లడ్డూ విషయంలో ఇంత దుమారం చెలరేగుతుటే టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డి ఎక్కడ ఉన్నారని టీడీపీ నేత బుద్దా వెంకన్న ప్రశ్నించారువిజయవాడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ధర్మారెడ్డి ఏమయ్యాడని, మాట్లాడడా అని నిలదీశారు. వివేకా తరహాలో ఆయన్ను కూడా చంపేశారనే అనుమానం తమకుందంటూ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. ధర్మారెడ్డి ప్రజల్లోకి వచ్చి.. అప్పుడు జరిగిన విషయాలు చెప్పాలని వెంకన్న డిమాండ్ చేశారు. న్యాయవాది పొన్నవోలు సుధాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపైనా బుద్దా వెంకన్న తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పొన్నవోలు సుధాకర్ రెడ్డి నోటికొచ్చిన విధంగా వాగుతున్నారని మండిపడ్డారు. హైకోర్టు సుమోటాగా తీసుకుని పొన్నవోలుపై కేసుపెట్టాలని వెంకన్న కోరారు.

# యూనివర్సిటీల నుంచి బయటకొచ్చే ప్రతి విద్యార్థికి ఉద్యోగం రావాలి

నారా లోకేశ్ ఆదేశించారు. రాష్ట్ర ఉన్నత విద్యశాఖ అధికారులతో మంత్రి లోకేశ్ నేడు ఉండవల్లిలోని తన నివాసంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు ఆయా కళాశాలల్లో చదువుకునేటప్పుడే ప్రస్తుత మార్కెట్ ట్రెండ్స్ కు అనుగుణంగా స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ ఇవ్వాలని, బయట మళ్లీ శిక్షణ తీసుకునే పరిస్థితులు ఉండకూడదని స్పష్టంచేశారు. కంప్యూటర్ సైన్స్, మెకానికల్ వంటి వాటితోపాటు సివిల్స్ శిక్షణ కూడా అంతర్భాగం చేసే అంశాన్ని పరిశీలించాలని అన్నారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ లో రాష్ట్రానికి చెందిన యూనివర్సిటీలు వెనుకబడి ఉండటంపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. ర్యాంకింగ్స్ మెరుగుదలకు విద్యారంగ నిపుణుల సలహాలు తీసుకోవాలని అన్నారు. 2027నాటికి మెరుగైన ర్యాంకింగ్ కోసం ప్రతి యూనివర్సిటీకి లక్ష్యాన్ని నిర్దేశించాలని, ఆంధ్రా, ఆచార్య నాగార్జున వర్సిటీ టాప్-10లో ఉండాలని అన్నారు. 2030, 2047 నాటికి యూనివర్సిటీల్లో ప్రమాణాల మెరుగుకు లక్ష్యాలను నిర్దేశించాలని అన్నారు. రాష్ట్రంలో చదువుకున్న ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా అపార్ ఐడీ ఏర్పాటుచేసి డిజి లాకర్ ఇవ్వాలని తెలిపారు. డిజి లాకర్ సమాచారాన్ని డ్యాష్ బోర్డుకు అనుసంధానం చేయాలని సూచించారు. ఇటీవల వరదల్లో సర్టిఫికెట్లు కోల్పోయిన విద్యార్థులకు తక్షణం జారీచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో సర్టిఫికెట్ల కోసం యూనివర్సిటీలకు వెళ్లకుండా పూర్తిస్థాయిలో డిజి లాకర్స్ సిద్ధం చేయాలని అన్నారు. ఏపీపీఎస్సీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు సర్టిఫికెట్ల పరిశీలనకు ఎక్కువ సమయం పడుతోందని, రాబోయే రోజుల్లో డిజి లాకర్స్ ను ఎఐతో అనుసంధానించడం ద్వారా సులభంగా సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయవచ్చని చెప్పారు.మంత్రి నారా లోకేశ్ నేడు నైపుణ్యాభివృద్ధి శాఖపై కూడా సమీక్ష నిర్వహించారు. రేపు సంబంధిత శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమీక్ష ఉన్నందున ఉండవల్లిలోని నివాసంలో ముందస్తుగా సన్నాహక సమావేశం నిర్వహించారు.

# వైవీ సుబ్బారెడ్డి విచాణకు హాజరు కావాల్సిందే



పవన్ శుభ్రం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వైసీపీ నేతలపై మండిపడ్డారు.తిరుమల కల్తీ లడ్డూ వ్యవహారంలో గతంలో టీటీడీ ఛైర్మన్ గా పని చేసిన వైవీ సుబ్బారెడ్డి విచారణ ఎదుర్కోవాల్సిందేనని పవన్ చెప్పారు. గతంలో టీటీడీ ఈవోగా పని చేసిన ధర్మారెడ్డి ఎక్కుడున్నారో కూడా తెలియడం లేదని విమర్శించారు. లడ్డూ అంశంపై వైసీపీ నేత పొన్నవోలు సుధాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధాకరమని అన్నారు. పొన్నవోలు మదమెక్కి మాట్లాడారని... ప్రస్తుత పరిస్థితుల్లో పొగరుగా మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. తప్పు జరిగితే ఒప్పుకోవాలని... లేకపోతే సంబంధం లేదని చెప్పాలని అన్నారు. ధర్మాన్ని కాపాడే బాధ్యత మీమీద లేదా? అని ప్రశ్నించారు. సినీ నటుడు ప్రకాశ్ రాజ్ తన గురించి మాట్లాడారని... ఏం జరిగింతో తెలుసుకుని ఆయన మాట్లాడాలని పవన్ అన్నారు. తాను అన్ని మతాలను గౌరవిస్తానని, ఏ మతాన్ని విమర్శించనని చెప్పారు. సనాతన ధర్మంపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తప్పు జరిగితే మాట్లాడొద్దా? అని ప్రశ్నించారు. సెక్యులరిజం అంటే టూ వే అని... వన్ వే కాదని చెప్పారు. ఇష్టం వచ్చినట్టు మాట్లాడొద్దని ప్రకాశ్ రాజ్ ను హెచ్చరించారు.తిరుమల శ్రీవారి ప్రసాదం లడ్డూ కల్తీ ఘటన నేపథ్యంలో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే. ఈ దీక్షలో భాగంగా ఆయన ఇవాళ విజయవాడ ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో శుద్ధి కార్యక్రమం చేపట్టారు. వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య ఈ కార్యక్రమం నిర్వహించారు. మొదట ఆలయం మెట్లను నీటితో జనసేనాని శుభ్రం చేశారు. అనంతరం మెట్లకు పసుపు రాసి కుంకుమ బొట్లు పెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు బాలశౌరి, కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్సీ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఇక ప్రాయశ్చిత్త దీక్షను తిరుమలలో అక్టోబర్ 1న పవన్ విరమించనున్నారు. దీనికోసం ఆయన తిరుపతి నుంచి అలిపిరి మెట్ల మార్గంలో తిరుమలకు నడుచుకుంటూ వెళ్లనున్నారు. 2వ తేదీన వెంకటేశ్వరుడిని దర్శించుకున్న తర్వాత దీక్ష విరమించనున్నారు.

# యువతను జిహాద్‌కు సిద్ధం చేస్తున్న సంస్థపై కేసు

మొదటి పేజీ తరువాయి



ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో నిషేధించబడిన హిజ్బ్ ఉత్ తహ్రీర్ సంస్థపై జాతీయ దర్యాప్తు సంస్థ కీలక చర్యలు తీసుకుంది. ఈ సంస్థపై ఇప్పటికే కేసు నమోదు చేయగా, ఈ సంస్థకు చెందిన 11 ప్రాంతాల్లో ఎన్ఐఏ దాడులు నిర్వహిస్తోంది.భారతదేశంలో ఇస్లామిక్ పాలనకు కుట్ర పన్నుతున్న హిజ్బ్ ఉత్-తహ్రీర్ అనే ఛాందసవాద సంస్థపై చర్యలు తీసుకుంది. ఈ సంస్థ ప్రపంచంలోని అనేక దేశాల్లో నిషేధించబడింది. ఈ సంస్థ ప్రస్తుతం ఇండియాలో యువత బ్రెయిన్ వాష్ చేసి దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేలా చేస్తుంది. ఈ అంశంపై చెన్నై సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ ఈ సంస్థపై కేసు నమోదు చేసింది. ఇప్పుడు ఈ కేసును ఎన్ఐఏకు అప్పగించారు. దీంతో రంగంలోకి దిగిన ఎన్ఐఏ తమిళనాడులోని 11 చోట్ల దాడులు నిర్వహిస్తోంది.

### హిజ్బ్ ఉత్ తహ్రీర్ అంటే ఏంటి

హిజ్బ్ ఉత్ తహ్రీర్ అనే సంస్థ ఆవేశపూరిత ప్రసంగాలు చేస్తూ యువతను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తుంది. అంతేకాదు యువతను జిహాద్‌కు సిద్ధం చేయడమే కాకుండా వారికి ఆయుధ శిక్షణ కూడా ఇస్తుంది. రాడికల్ టెర్రరిస్టు సంస్థ కూడా జీవ ఆయుధాల తయారీలో ట్రైనింగ్ ఇస్తున్నారు. దీంతోపాటు ఈ సంస్థ మత మార్పిడిలను ప్రోత్సహిస్తుంది. ఆ విధంగా లవ్ జిహాద్ ఘటనల్లోనూ వీరి హస్తం ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

### తండ్రీకొడుకులు

చెన్నై సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ ప్రకారం రాయపేటకు చెందిన తండ్రీకొడుకులు, వారి సహచరుల ప్రకారం హిజ్బ్-ఉత్-తహ్రీర్‌లో చేరడానికి సిద్ధమైనట్లు వెలుగులోకి వచ్చింది. ఉగ్రవాదానికి సంబంధించిన కేసును క్రైం బ్రాంచ్ ఎన్ఐఏకు అప్పగించింది. దీంతో గతంలో ఇదే కేసులో అరెస్టయిన కొందరు నిందితులను కూడా ప్రస్తుతం విచారిస్తున్నారు. విచారణలో కొంత సమాచారం అందుకున్న తర్వాత వెంటనే పుదుకోట్టై, కన్యాకుమారి, తాంబరంతో సహా 11 ప్రదేశాలలో చర్యలు ప్రారంభించింది.

### లండన్ కేంద్రంగా

ఈ క్రమంలోనే మధ్యప్రదేశ్‌లో హిజ్బుత్ తహ్రీర్‌తో సంబంధం ఉన్న 16 మందిని అరెస్టు చేశారు. వీరిలో సగం మంది మతం మారిన తర్వాత ముస్లింలుగా మారినవారే. ఈ ఛాందసవాద సంస్థ లక్ష్యం ఇస్లామిక్ దేశాన్ని సృష్టించడం. అల్లాను నమ్మని వ్యవస్థను రద్దు చేయాలని ఒక వెబ్‌సైట్ కూడా ఉంది. ఈ సంస్థ 1952లో జెరూసలెంలో స్థాపించబడింది. దీని ప్రస్తుత ప్రధాన కార్యాలయం లండన్‌లో ఉండటం విశేషం.

# జగన్.. తిరుమల ఎందుకు వెళ్లావు?

మొదటి పేజీ తరువాయి

ఎవరైనా సరే దీనికి అతీతులు కారు. అయితే, జగన్ మాత్రం ఈ పద్ధతిని పాటించలేదు. ప్రజలు అధికారం ఇచ్చింది సంప్రదాయాలకు వ్యతిరేకంగా పనిచేయడానికి కాదు అనే విషయం జగన్ గుర్తించలేదు. సంప్రదాయాన్ని గౌరవించకపోతే తిరుమల ఎందుకు వెళ్లారని ప్రశ్నించినందుకు మమ్మల్ని బూతులు తిట్టారు. రథం కాలిపోతే.. తేనెటీగలు కారణమని అన్నారు. తిరుమల పోటులో అగ్ని ప్రమాదం జరిగితే ఏమవుతుందంటూ నిర్లక్ష్యంగా మాట్లాడారు. అధికారంలో ఉన్నామనే అహంకారంతో భక్తుల మనోభావాలు దెబ్బతీశారు. అందుకే భగవంతుడికి అందరం క్షమాపణ చెప్పాలి. ఇక ఆయనే చూసుకుంటాడు. అపచారం చేసి ఆ అబద్ధాలను నిజాలుగా చేయాలని చూడటం స్వామి ద్రోహం" అని చంద్రబాబు ట్వీట్ చేశారు.తిరుమల ఆలయ పవిత్రతను వైసీపీ అధినేత వైఎస్ జగన్ ధ్వంసం చేశారని ఏపీ సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. తిరుమల శ్రీవారిని జగన్ విశ్వసించేవారా అని సూటిగా ప్రశ్నించారు. దేవుడిని నమ్మకుంటే దర్శించుకోవడం ఎందుకు.. ఎందుకు డిక్లరేషన్ ఇవ్వలేదని నిలదీశారు.వైసీపీ అధినేత వైఎస్ జగన్‌పై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో ఆలయాలపై నిర్లక్ష్యంగా ప్రవర్తించారని మండిపడ్డారు. ఆనాటి భక్తుల మనోభావాలను పాలకులు భక్తుల మనోభావాలను దెబ్బతీశారని ధ్వజమెత్తారు. తిరుమల శ్రీవారిని జగన్ దర్శించుకోవడంలో ఇబ్బంది లేదు. నిజంగా ఆయనకు శ్రీవారిపై విశ్వసం ఉందా లేదా అనేది ముఖ్యం అని వివరించారు. తిరుమలలో డిక్లరేషన్ ఇవ్వాల్సిన బాధ్యతను విస్మరించారని మండిపడ్డారు.

డిక్లరేషన్ కంపల్సరీ

సంప్రదాయం ప్రకారం అన్యమతస్థులు తిరుమలలో డిక్లరేషన్ ఇవ్వాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. డిక్లరేషన్ ఇచ్చే బాధ్యతను జగన్ మరిచారని మండిపడ్డారు. సంప్రదాయాన్ని గౌరవించకుంటే తిరుమల ఎందుకు వెళ్లాలని ప్రశ్నించారు. సంప్రదాయాలకు అనుగుణంగా పనిచేయాలని గతంలో ప్రజలు అధికారం అప్పగించారు. అందుకు జగన్ విరుద్ధంగా వ్యవహరించారు.

నిర్లక్ష్యంగా సమాధానం

రథం కాలిపోతే తేనేటీగలు వచ్చాయని కబుర్లు చెప్పారు. తిరుమల పోటులో ప్రమాదం జరిగితే ఏమవుతుందని కామెంట్ చేశారు. ప్రతిసారి జగన్ నిర్లక్ష్యంగా వ్యవహరించారు. పవిత్రమైన ఆలయంలో అపచారం చేసి అబద్ధాలను నిజం చేయాలని చూశారు. అది ముమ్మాటికీ ద్రోహం అని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ఎక్స్‌లో ట్వీట్ చేశారు.

సమీక్ష

అమరావతి సచివాలయంలో డీజీపీ ద్వారకా తిరుమల రావు, ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీ మహేశ్ చంద్ర లడ్హా, ఐజి లా అండ్ ఆర్డర్ శ్రీకాంత్, ఏపీఎస్పీ డీఐజీ బీ రాజా కుమారితో సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. తిరుపతి లడ్డూ ప్రసాదం పై సిట్ ఏర్పాటు, అనంతపురంలో రథం దగ్ధం, శాంతి భద్రతల అంశాలపై చర్చిస్తున్నారు. తిరుపతి లడ్డూ ప్రసాదంలో పంది నెయ్యి కలిసిందని తేలడంతో విచారణ కోసం సిట్ ఏర్పాటు చేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటన చేసిన సంగతి తెలిసిందే.అనంతపురం జిల్లాలో రథం దగ్ధమయ్యింది. కనేకల్ మండలం హనకనహల్‌లో అర్ధరాత్రి ఆలయ రథం కాలిపోయింది. ఆగంతకులు నిప్పు పెట్టడంతో రథం కాలిపోయిందని జిల్లా అధికారులు వివరించారు.

# బాపట్ల జిల్లా జె.సి. కి ఏ.డి. అర్చన మీద ఫిర్యాదు చేసిన షేక్. కాలేషా

పొదిలి సెప్టెంబర్ 25 (జనం రిపోర్టర్) : బాపట్ల జిల్లా కలెక్టర్ గారి కార్యాలయంలో బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ. ప్రఖర్ జైన్ గారిని కలిసి జాతీయ దివ్యాంగుల ఆర్థిక అభివృద్ధి సంస్థ (ఎన్. హెచ్. ఎఫ్. డి. సి) రుణాలలో ప్రకాశం మరియు బాపట్ల జిల్లాల దివ్యాంగుల కార్పొరేషన్ అసిస్టెంట్ డైరెక్టర్/ జిల్లా మేనేజర్ జి. అర్చన పలు అవకతవకలకు పాల్పడ్డారని ఆధారాలతో నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా గారు ఫిర్యాదు చేయడం జరిగింది.



### వివరాలలోకి వెళితే..

బాపట్ల జిల్లాలో అర్హులైన దివ్యాంగుల కోసం కేంద్ర ప్రభుత్వం జాతీయ దివ్యాంగుల ఆర్థిక అభివృద్ధి సంస్థ (ఎన్. హెచ్. ఎఫ్. డి. సి) ద్వారా రుణాలను ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో అందజేయడం జరుగుతుంది. నడవలేని, కనపడని, వినపడని దివ్యాంగుల జీవనోపాధి నిమిత్తం గౌరవ జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లాలో ఎంపిక కమిటీని ఏర్పాటు చేసి లబ్ధిదారుల జాబితా తయారు చేసి నిధుల మంజూరు నిమిత్తం సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ విజయవాడ వారికి పంపిస్తారు. అయితే 2023-24 సంవత్సరాలకు గాను 2023 మార్చిలో జిల్లా జాయింట్ కలెక్టర్ వారి అధ్యక్షతన 8 శాఖల ఉన్నత అధికారులతో కూడిన ఎంపిక కమిటీ ద్వారా 20 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఇందులో ఆరాజ్యుల. ధనంజయరావు అను దివ్యాంగుడు భోగస్ సదరం సర్టిఫికెట్ ఐ.డి. నెంబర్ 08112220010101028 తో రుణమంజూరుకు దరఖాస్తు చేయగా ఇంటర్వ్యూ సమయంలో ఎంపిక కమిటీ గుర్తించి తిరస్కరించింది. ఆయన పొందుపరిచిన సదరం సర్టిఫికెట్ ను ఆన్లైన్లో చెక్ చేసి ధ్రువీకరించిన డాక్టర్స్ సంతకాలు కరెక్ట్ కాదని తిరస్కరించారు. అయినప్పటికీ బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ వారిని ఏ.డీ. గారు తప్పు దోవ పట్టించి తిరస్కరణకు గురైన ఆరాజ్యుల. ధనుంజయరావు తో పాటు లబ్ధిదారుల జాబితాను సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వారికి పంపించడం జరిగింది. ఈ విషయమై సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ విజయవాడ వారికి ఫిర్యాదు అందడంతో ఈ లబ్ధిదారునికి నిధులు విడుదల చేయకుండా మిగిలిన 19 మందికి నిధులును గత ఏప్రిల్ లో విడుదల చేశారు. ఆరాజ్యుల. ధనుంజయ్ రావు సదరం ధ్రువపత్రాన్ని విచారించవలసినదిగా జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ గారిని ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గారు ఆదేశించి ఉన్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సదరు నిధులను మేనేజింగ్ డైరెక్టర్ వారికి తిప్పి పంపియున్నారు. పరిస్థితులు ఇలా ఉండగా ఆరాజ్యుల. ధనుంజయరావు సమర్పించిన భోగస్ సదరం సర్టిఫికెట్ తప్పుడు ధ్రువపత్రమని ఒంగోలు రిమ్స్ హాస్పిటల్ వైద్యులు నిర్ధారించారు. మరొక సదరం సర్టిఫికెట్ ఐ.డి నెంబర్ 08220010101000032.తో వేరొక సదరం సర్టిఫికెట్ ను ధనుంజయరావు సంపాదించుకొని ఏ.డి గారికి అందజేశారు. ఈ సర్టిఫికెట్ ఇచ్చిన తర్వాత ఇంటర్వ్యూలు జరగలేదు. జిల్లా సెలక్షన్ కమిటీ పరిశీలించలేదు. సదరం సర్టిఫికెట్ యొక్క వాస్తవికతను నిర్ధారించలేదు. అయినప్పటికిని జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ వారు ప్రలోభాలకు లోనై ఇంటర్వ్యూ కమిటీ నిరాకరించినప్పటికిని ఆరాధ్యుల. ధనంజయరావు పేరును సెలక్షన్ కమిటీలో పొందుపరిచి జిల్లా జాయింట్ కలెక్టర్ వారిని మరియు మేనేజింగ్ డైరెక్టర్ గారిని తప్పు దోవ పట్టించి నిధులు తెప్పించారు.కావున సదరు అవినీతి అధికారి జి. అర్చన గారిని విచారణ చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లాలోని దివ్యాంగులు కోరుతున్నారు. జరిగిన ప్రక్రియను ఒకసారి పూర్తిగా పరిశీలించి తమరు చర్యలు తీసుకోగలరని వేడుకుంటున్నాము. దీనితోపాటు ఆరాధ్యుల ధనుంజయ్ రావు కు సంబంధించిన పాత, కొత్త సదరం సర్టిఫికెట్లను కూడా దీనితోపాటు జతపరచటం జరిగిందని తెలపటం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజేష్, భాష, వెంకట్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

## ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధిపై మంత్రి పక్షపాత విధానం మారాలి

### డా జాడి రామరాజు నేత



ఏటూరునాగారం సెప్టెంబర్ 25 (జనం రిపోర్టర్) : సెప్టెంబర్ 25 బుధవారం రోజున బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మరియు మహిళా శిశుసంక్షమా శాఖ మంత్రి ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధిపై పక్షపాతం ధోరణి విడనాడి ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి కోసం రెవిన్యూ డివిజన్ బస్ డిపో గురించి మాట్లాడని మంత్రి ములుగు మున్సిపాలిటీ కోసం గవర్నర్ కలిచి వినతి పత్రం ఇవ్వడం చూస్తేనే అర్ధం అవుతుంది అని అన్నారు ఎప్పటికైనా ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలుకానీ మేధావులు మీడియా మిత్రులు నాడు ప్రతి పక్ష నాయకురాలుగా ఎమ్మెల్యే గా ఉండగా కూడా ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి అడ్డుపడుతూనే ఏజెన్సీ ప్రాంతాల నాయకుల పెండ్లిల కు జన్మదినల కు పర్యటన ఇక్కడ అభివృద్ధి అక్కడ చేస్తున్నారని అన్నారు ఇప్పటికైనా ఆదివాసీ దళిత బహుజన వర్గాల అభివృద్ధి పై ఈ ప్రాంత నాయకులకు ఉంటే మంత్రి ని ఒప్పించి రెవిన్యూ డివిజన్ బస్ డిపో ఇంప్లిమెంట్ అయ్యే విదంగా స్థానిక నాయకులు చూడాలని బీజేపీ నాయకులు అన్నారు ఇప్పటికైనా ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ బస్ డిపో ఆమోదం చెందకుండా అడ్డుకుంటే మరోసారిఏజెన్సీ ప్రాంత ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం రెవిన్యూ డివిజన్ బస్ డిపో ఇంప్లిమెంట్ కోసం నిరాహార దీక్ష చేస్తానని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి డా జాడి రామరాజు నేత అన్నారు

## నేడు ఎమ్మెల్యే ఎం శిరీషా దేవి రాజవొమ్మంగి మండలం పర్యటన

### -ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### -గొల్లపూడి పెద్దిరాజు,ముప్పన కేశవ్



రాజవొమ్మంగి, సెప్టెంబర్ 25 (జనం రిపోర్టర్) :అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి,నియోజకవర్గ తెదేపా పార్టీ యువజన అధ్యక్షులు ఎం విజయ్ భాస్కర్ లు చికిలింత వాతంగి లోదొడ్డి పంచాయతీల్లో గురువారం ఉదయం 10 గం.నుంచి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటున్నారని రాజవొమ్మంగి మండల టిడిపి పార్టీ కన్వీనర్ గొల్లపూడి పెద్దిరాజు,ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్ తెలిపారు ఈకార్యక్రమంలో తెలుగుదేశం,జనసేన,బిజెపి పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, యూనిట్ ఇంఛార్జిలు, బూత్ఇంఛార్జిలు, మహిళాలు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు

## వ్యవసాయ క్షేత్రంలో మూడు నాలుగు పంటలు చేయడం రైతుకు లాభం..!!

### చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కాలే యాదయ్య..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధిసెప్టెంబర్ 25 (జనం రిపోర్టర్) : చేవెళ్ల నియోజకవర్గం లోని షాబాద్ మండలం పోతుగల్ రెవెన్యూ(శ్రీ క్రిష్ణ దేవాలయం వద్ద)తాళ్ల శ్రీనివాస్ గౌడ్ వ్యవసాయ క్షేత్రంలో రాష్ట్ర ఉద్యాన శాఖ(హార్టికల్చర్) ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటిన స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ హార్టికల్చర్, పామాయిల్ తోటలు,తోట పంటలు, సాధారణంగా పండ్లు, కూరగాయలు మరియు అలంకారమైన మొక్కలతో వ్యవహరించే మొక్కల వ్యవసాయ శాఖ రైతులు ఆర్థికంగా నిలబడాలంటే ఒకే వ్యవసాయ క్షేత్రంలో మూడు, నాలుగు రకాల పంటలను సాగు చేయాలని సూచించారు,తద్వారా ఒక పంట ద్వారా నష్టం వాటిల్లినా, ఇతర పంటల ద్వారా ఆర్థిక భరోసా వస్తుందన్నారు,ఈ పదం లాటిన్ హొర్టస్ , “గార్డెన్” మరియు కోలేర్ , “సాగు చేయడానికి” నుండి ఉద్భవించింది .ఇది అన్ని రకాల తోట నిర్వహణను కవర్ చేస్తుంది, కానీ సాధారణ ఉపయోగంలో ఇది ఇంటెన్సివ్ వాణిజ్య ఉత్పత్తిని



సూచిస్తుంది, అయితే అన్ని రకాల సాగు సహజంగా దగ్గరి సంబంధాలను కలిగి ఉంటుంది. కాబట్టి రైతులందరూ ఇలాంటి అవకాశాలు వినియోగించుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

## విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదలు..



రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం,సెప్టెంబర్ 25 (జనం రిపోర్టర్) : మంగళవారం తెలంగాణ భవన్ లో శేరిలింగంపల్లి నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశానికి హాజరై విజయవంతం చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులకు కార్యకర్తలకు విద్యార్థి నాయకులకు బి ఆర్ ఎస్ అభిమానులకు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రవీందర్ యాదవ్ పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిధిగా పాల్గొని నాయకులకు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారని అతి తొందరలో వచ్చే ఉప ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కష్టపడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ కాపాడుకుంటుందని భవిష్యత్తులో పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తకి సముచిత స్థానం ఇస్తామని ఏలాంటి ఇబ్బందులు ఎదురైన ...పార్టీ అండగా ఉంటుందని బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యల పైన పోరాటం చేయాలని కేటీఆర్ సూచించారని రవీందర్ యాదవ్ అన్నారు..

## జనవాణి కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుండి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



మంగళగిరి సెప్టెంబర్ 25 (జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా జనసేన కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో బుధవారం ఉదయం ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించిన జనసేన పార్టీ పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు వినతుల అందించిన వారి సమస్యను సంబంధిత అధికారులకు ఆదేశించి సమస్య పరిష్కారం కొరకు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. బాధితులు తెలిపిన సమస్యలు నమోదు చేసి, తక్షణ పరిష్కారం అవసరమైన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, లీగల్ సెల్ సభ్యులు,జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కారటం సాయి ,జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ విజయవాడ ఈస్ట్ కో ఆర్డినేటర్ రావిపాటి సౌజన్య ప్రత్తిపాడు జనసేన ఇంచార్జ్ వరుపుల తమ్మయ్యబాబు, కాకినాడ జిల్లా కార్యదర్శి పెంటకోట మోహన్ జిల్లా సంయుక్త కార్యదర్శి దాసం శేషరావు స్టేట్ జాయింట్ సెక్రటరీ సుందరరామిరెడ్డి పాల్గొన్నారు...

## స్వర్గీయ పందుల మధునయ్య పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్.....

### స్వర్గీయ మహేందర్, ఇబ్రహీం కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్......





రామగుండం సెప్టెంబర్ 25 (జనం రిపోర్టర్) :బుధవారం అయోధ్య నగర్ రామగుండం ప్రాంతానికి చెందిన సంఘ సేవకుడు, అభ్యుదయవాది ,కాంగ్రెస్ పార్టీ నాయకుడు పందుల మధునయ్య అనారోగ్య కారణాలతో మృతి చెందిన సందర్భంలో విషయం తెలుసుకున్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ వెంటనే వారి నివాస ప్రాంతానికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించినారు. అనంతరం స్వర్గీయ పందుల మదనయ్య ఎంతోమందికి తన అమూల్యమైన సేవలు అందించారని, ఈరోజు మన మధ్య లేకున్నా వారు చేసిన సేవలు సజీవంగా బ్రతికే ఉంటాయని, ఆయన ఉనికి భవిష్యత్ తరాలకు మార్గదర్శకమని, అనంతరం రామగుండం పట్టణానికి చెందిన మరో ఇద్దరు కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్గీయ ఇబ్రహీం,మహేందర్ ల కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇంత చిన్న వయసులోనే వారు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని మాట్లాడడం జరిగినది. తదనంతరం సీనియర్ ఆటో డ్రైవర్ బాబాయ్ అనారోగ్య పరిస్థితి తెలుసుకొని ,వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించి ఉన్నత వైద్య చికిత్స నిమిత్తం వైద్యాధికారులతో మాట్లాడి ,చికిత్సకు తగిన ఏర్పాట్లు అందజేస్తానని వారితో మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, ప్రధాన నాయకులు, ఆయా విభాగాల అధ్యక్షులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇండోర్ మేయర్ మరియు మునిసిపల్ కమిషనర్ తో భేటీ అయిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ..



రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం, సెప్టెంబర్ 25 (జనం రిపోర్టర్) :గ్రేటర్ హైదరాబాద్ నగరాభివృద్ధి లక్ష్యాలను పురస్కరించుకుని, మధ్య ప్రదేశ్ రాష్ట్రం లోని ఇండోర్ నగరానికి వెళ్లిన గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేటర్లు, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి.తో కలిసి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, ఇండోర్ మేయర్ పుష్యమిత్ర భార్గవ్,ఇండోర్ మునిసిపల్ కమిషనర్ శివమ్ వర్మ ఐఏఎస్,అదనపు కమిషనర్ అభిలాష్ మిశ్రా ఐఏఎస్, మరియు ఇతర ఉన్నత అధికారుల సమావేశంలో పాల్గొన్నారు .ఈ సమావేశంలో ఇండోర్ నగరంలో అమలు అవుతున్న అభివృద్ధి పనులు, మౌలిక వసతులు, పారిశుద్ధ్యం నిర్వహణ, మరియు పట్టణాభివృద్ధి అంశాలను ప్రాథమికంగా పరిశీలించారు. గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, మాట్లాడుతూ ఇండోర్ లో అమలవుతున్న అభివృద్ధి విధానాలను పరిశీలించి, వాటిని గ్రేటర్ హైదరాబాద్ నగరంలో అమలు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయనున్నాం అన్ని అన్నారు. ప్రత్యేకంగా, పట్టనాభివృద్ధి, పరిశుభ్రత, రహదారి నిర్వహణలో ఇండోర్ నగరం చూపిన విజయం చాలా అవసరం అని తెలిపారు.అంతేకాకుండా ఇండోర్ లో వినియోగిస్తున్న పర్యావరణ స్నేహపూర్వక పద్ధతులు మరియు ప్రభుత్వ కార్యక్రమాలను గమనించి, వాటిని ప్రోత్సహించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ముఖ్యమని నేను భావిస్తున్నాను అని స్పష్టం చేశారు.ఈ విధానాలు పరిశుభ్రత, పునరుత్పత్తి చేయగల శక్తి వనరులు, కార్బన్ ఉద్గారాలను తగ్గించడం, మరియు పచ్చదనంతో కూడిన ప్రదేశాలను అభివృద్ధి చేయడం వంటి అంశాలను ప్రాధాన్యత ఇస్తాయి, ఇవి పర్యావరణానికి మరియు సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి.ఘన వ్యర్థాల నిర్వహణ, నీటి నిర్వహణ, సాంస్కృతిక మరియు వారసత్వ పరిరక్షణ, ఇతర పౌర సేవలు, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు ప్రాధాన్యంగా చేపట్టబడతాయిఅన్ని అన్నారు.ఈ కార్యక్రమం లో ఇండోర్ మేయర్ పుష్యమిత్ర భార్గవ్,ఇండోర్ మునిసిపల్ కమిషనర్ శివమ్ వర్మ ఐఏఎస్,అదనపు కమిషనర్ అభిలాష్ మిశ్రా ఐఏఎస్,ఇతర ఉన్నత అధికారులు,గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు..

## నయీమ్ భాయ్ మనుషులం అంటూ పాతబస్తీ గుండాల అక్రమ భూదందాలు ..



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంసెప్టెంబర్ 25 (జనం రిపోర్టర్) : అమీన్పూర్ మండలం బొమ్మల కుంట గ్రామం లో కొందరు వ్యక్తులు భూ అక్రమాలకు పాల్పడు తున్న వైనం వెలుగు లోకివచ్చింది వివరాల్లోకి వెళ్ళితే, 1)చంద్రయ్య 2) వెంకట రెడ్డి 3) సోయల్ 4) మహమ్మద్ రషీద్, హైదరాబాద్ పాత బస్తికి చెందిన వీరు నిర్మాణాలకు సంబంధించిన ఎలివేషన్ గ్లాస్ వ్యాపారం అంటు బొమ్మల కుంట గ్రామానికి వచ్చి, భూఆక్రమణలకు పాల్పడుతూ అక్రమ భూ దందాలకు బొమ్మల కుంట గ్రమని అడ్డగా మార్చారు. వీరందరు భవనగిరికి చెందిన నయీం బాయి, అనుచరులుగా చెప్పుకుంటు అక్రమ భూదందాలు చేస్తున్నారు. ఈ ఆక్రమణలో ఒకటీ ఐన బొమ్మల కుంట గ్రామంలోని సర్వే నెంబర్ : 30 లో గల భూమికి సంబంధం లేని మహిళల పేర్లతో వృద్ధుల పేర్లతో నకిలీ పత్రాలను సృష్టించి ఆ భూమి వలకి చెందినది గా చూపుతూ అక్రమ విక్రయాలకు పాల్పడుతూ గ్రామస్తులను నయీమ్ భాయ్ మనుషులమంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు అక్రమార్కుల ఆగడాలను అడ్డుకోవలసిన రెవెన్యూ అధికారులు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తుంన తీరును చూస్తుంటే రెవెన్యూ అధికారులు కూడా నయీమ్ భాయ్, మనుషుల అనిపిస్తుంది అని అంటున్న బొమ్మల కుంట గ్రామస్తులు..

## ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే, మేయర్.....



రామగుండం సెప్టెంబర్ 25 (జనం రిపోర్టర్) :మహిళా సాధికారత లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను మేయర్ బంగి అనిల్ కుమార్ తో కలసి బుధవారం ఆయన ప్రారంభించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఆకాంక్షిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యధిక నిధులు కేటాయించి, అనేక ప్రోత్సాహకాలు ప్రవేశ పెడుతున్నారని అన్నారు. అందులో భాగంగా ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ల ఏర్పాటుకు ప్రభుత్వం సహకరించడం జరుగుతుందని అన్నారు.కుటీర పరిశ్రమల స్థాపనకు ఔత్సాహిక మహిళలు , స్వశక్తి మహిళలు ముందుకువస్తే ప్రభుత్వ పథకాల ద్వారా వారు వ్యాపారంలో నిలదొక్కుకునేందుకు సహకారం అందించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా స్వయం ఉపాధి పొందడానికి స్వశక్తి మహిళలకు అవగాహన కల్పించి, సహకారం అందించడానికి పట్టణ పేదరిక నిర్మూలన లక్ష్యంగా ఏర్పాటు చేసిన మెప్మా విభాగం కృషి చేయాలని కోరారు.తనకు కేటాయించిన డివిజన్ లో ని మహిళా సంఘాలకు ఇటీవల 50 లక్షల రూపాయల వరకు,బ్యాంక్ లింకేజీ మంజూరు కావడానికి కృషి చేసిన సి ఎల్ ఆర్ పి కవితను అభినందించారు.నగర పాలక సంస్థ కార్యాలయంలో క్యాంటీన్ ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన ఇందిరా మహిళా శక్తి ,విజయా రాణి క్యాంటీన్ నిర్వాహకులు పదిహేడవ డివిజన్ కు చెందిన సంతోషి మాత స్లమ్ లెవెల్ ఫెడరేషన్ సభ్యులు సుహాసిని , దీపిక,రాధలను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.వారిని ఆదర్శంగా తీసుకొని స్వయం ఉపాధి పొందడానికి యూనిట్ల స్థాపనకై మహిళలు పెద్ద ఎత్తున ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్ , నాయకులు పాతపెల్లి ఎల్లయ్య ,పెద్దెల్లి ప్రకాష్ , నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాజలింగు,ఇ ఇ రామన్,డి ఇ లు జమీల్ ,హన్మంతు నాయక్,ఆర్ ఐ శంకర్ రావు, మెప్మా టి ఎం సి ఊర్మిళ ,సి ఓ లు శ్వేత, స్వరూప,స్వప్న,సి ఎల్, ఆర్,పి కవిత,నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## “టాటా ఏసీ డ్రైవర్ సతీష్ కి రావలసిన వేతనం ఇప్పించిన”

### -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్...



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 25 (జనం రిపోర్టర్) : దేవర యంజల్ లోనీ “టాటా ఏసీ” ఓనర్ లక్ష్మణ్ దగ్గర డ్రైవర్ గా సతీష్ గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది... టాటా ఏసీ ఓనర్ లక్ష్మణ్ కావాలని ఏదో రకంగా కారణం లేకుండా డ్రైవర్ సతీష్ ని తీసివేయడం జరిగింది... టాటా ఏసీ ఓనర్ లక్ష్మణ్, డ్రైవర్ కి ఇవ్వాల్సిన వేత్తనం ఇవ్వకుండా దుర్భాషలాడి డ్రైవర్ ని ఏదోరకంగా ఇబ్బంది పెడుతూ పంపించేవాడు, అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవిసింగ్ ఆఫీస్ వద్దకు వెళ్లి డ్రైవర్ కి జరిగిన అన్యాయం చెప్పుకున్నాడు, ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన టాటా ఏసీ ఓనర్ లక్ష్మణ్, దగ్గరికి వెళ్లి డ్రైవర్ కు రావలసిన వేత్తనం గురించి మాట్లాడి, డ్రైవర్ కి రావలసిన గత సంవత్సరం నాలుగు నెలల వేత్తనం 1,40,000 వేల/- రూపాయలు చెక్కును డ్రైవర్ సతీష్ కి ఇవ్వడం జరిగింది... డ్రైవర్ సతీష్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు..

## కామయ్యపాలెంలో పౌష్టికాహార మాస ఉత్సవాలు



జీలుగుమిల్లిసెప్టెంబర్ 25 (జనం రిపోర్టర్) :ఏలూరు జిల్లా జీలుగుమిల్లి. మండలంలోని కామయ్యపాలెం అంగన్వాడి సెక్టార్ పరిధిలో పౌష్టికాహార మాస ఉత్సవాలు సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ వెంకాయమ్మ ఆధ్వర్యంలో బుధవారం సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి అంగన్వాడి సబ్ సెంటర్ వద్ద గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు జరుపుతున్నట్లు ఆమె తెలిపారు. గర్భిణీ మహిళలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యం బాగుంటుందని ఆమె తెలిపారు. అనంతరం అంగన్వాడి స్టాల్ ను ప్రదర్శించారు. బాలింతలకు చీరలు ఫ్రూట్స్ పిండి వంటలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది . వరలక్ష్మి. కే ముత్యాల అరుణ. పి భూలక్ష్మి. జి ఎల్ మంగ తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి.....

సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు.....



రామగుండం సెప్టెంబర్ 25 (జనం రిపోర్టర్) : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని బుదవారం పెద్దపల్లి కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి, అధికారులకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ, గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని, కనీస వేతనం 26,000 ఇస్తామని, తన ఎన్నికల ప్రణాళికలో పేర్కొంది. అధికారంలోకి వచ్చి 9 నెలలు గడిచిన ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదని , అదేవిధంగా పెద్దపల్లి మున్సిపల్లో పనిచేస్తున్న కార్మికులకు ఒక సంవత్సరం సబ్బులు, బట్టలు, చెప్పులు, నూనె తదితర వస్తువులు రావాల్సి ఉందని, వాటిని వెంటనే చెల్లించాలని, రామగుండం, కరీంనగర్ కార్పొరేషన్ లో ఉన్న విధంగా కార్మికులకు ఒక్క పూట పని కల్పించాలని, సుల్తానాబాద్ మంథని, రామగుండం మునిసిపాలిటీలో పెండింగ్ లో ఉన్న కార్మికుల సమస్యలన్నీ పరిష్కరించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పెరిగిన వేతనాల ఎరియర్స్ చెల్లించాలని, డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా తన ఎన్నికల వాగ్దానాల అమలుకు చర్యలు తీసుకొని మునిసిపల్ కార్మికులకు న్యాయం చేయాలని, లేకుంటే రాబోయే రోజుల్లో జరిగే ఉద్యమాలకు, పోరాటాలకు బాధ్యత వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు పాక మహేష్, ప్రధాన కార్యదర్శి సావనపల్లి వెంకటస్వామి, పెద్దపల్లి, రామగుండం,మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీలో నాయకులు , బొంకూరి సాగర్, ఆరేపల్లి చంద్రయ్య, కుక్కఅన్వేష్, సుద్దాల సతీష్, నాగమణి, సారయ్య, కిషన్ నాయక్, సురేష్, లక్ష్మణ్,రాధా కిషన్,చందు, గట్టయ్య మల్లేష్ తోపాటు కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా పదవ వార్డు కౌన్సిలర్ పొనగంటి విజయ మల్లయ్య జన్మదిన వేడుకలు

హాజరైన మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్



హుజురాబాద్ నియోజకవర్గం సెప్టెంబర్ 25 (జనం రిపోర్టర్) : జమ్మికుంట ప్రతినిధి జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పదవ వార్డు కౌన్సిలర్ పొనగంటి విజయ మల్లయ్య జన్మదినం సందర్భంగా బుధవారం స్థానిక శివాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అలాగే పదవ వార్డులో వృద్ధులకు బట్టల పంపిణీ మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా కౌన్సిలర్ విజయ మాట్లాడుతూ తన చేతుల మీదుగా వార్డు మహిళల ఆశీర్వాదంతో తన భర్త పొనగంటి మల్లయ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఆమె పేర్కొన్నారు వార్డు అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న కౌన్సిలర్ విజయ మల్లయ్య మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకొని మా కష్టసుఖాలు పంచుకునే బాగా కల్పించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నామని వృద్ధులు తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు

-ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలు

-అప్రమంతంగా ఉండాలని అధికారుల సూచన...



కోటపల్లి సెప్టెంబర్ 25 (జనం రిపోర్టర్) : రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కోటపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల లోని వాగులు, కాలువలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో మండల, గ్రామాలకు చెందిన ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎక్కడికి వెళ్లాలన్నా రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కాలువలు వాగులు ఉదృతంగా ప్రవహిస్తుండడంతో అనేక చోట్ల రాకపోకలు నిలిచిపోయాయి. కోటపల్లి నుండి వికారాబాద్ వెళ్లాలంటే వయా జిన్నారం నుంచి పోయే ప్రజలకు వయా నాగసముందర్ నుండి వెళ్లే దారిలో నాగసముందరు అలుగు వారడంతో పూర్తిగా కోటపల్లి ప్రజలు వికారాబాద్ కు వెళ్లాలన్న దారులు వరద నీటితో స్తంభించిపోయాయి. భారీ వర్షాలకు ఎన్నారం, మోత్కుపల్లి,అన్నాసాగర్, నగసన్పల్లి, జిన్నారం తదితర ప్రాంతాల్లో భారీగా వరద నీటితో ప్రవహిస్తున్న వాగుల వల్ల జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రజలు ఎవరు కూడా అవసరమైతే తప్ప బయటకు రాకూడదని, ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. వాగులు కల్వర్టుల వద్ద పోలీసులు భద్రత చర్యలలో గస్తీ నిర్వహిస్తున్నరు.

## కార్మికులకు కర్షకులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చెయ్యాలి..!!

సిపిఎంవికారాబాద్ జిల్లా కార్యదర్శి మైపాల్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబుపేట్ సెప్టెంబర్ 25 (జనం రిపోర్టర్) : నవాబ్ పేట మండల కేంద్రము లో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఇందులో మహాసభల పోస్టర్ విడుదల చెయ్యడం జరిగింది ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీసము వేతనాలు అమలు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి. రైతులకు పెండింగ్ రుణమాఫీ చెయ్యాలి. రైతు బీమా సౌకర్యం కల్పించాలి గ్రామాల్లో సీసీ రోడ్లు వెయ్యాలి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి. ప్రభుత్వ భూముల్లో సాగులో ఉన్న పేదలకు పట్టాలు ఇవ్వాలి. ప్రభుత్వం అబివృద్ధి పేరుతో పేదల భూములు గుంజుకున్నారు తిరిగి పేదలకు ఇవ్వాలని అందరికీ రేషన్ కార్డులు పించన్లు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి.పెండింగ్ డబల్ బెడ్ రూమ్ లు పూర్తిచేసి నిరుపేదలకు ఇవ్వాలి. మంచినీళ్ల సౌకర్యం కల్పించాలి మండల కేంద్రము లో పి హెచ్ సి పరిదిలో ప్రభుత్వ దవాఖానలో 24గంటలు డ్యూటీ డాక్టర్స్ ఉండాలి అన్ని రకాల సేవలు అందుబాటులో ఉంచాలి. అందుకు నిరంతరం ప్రజా ఉద్యమలు చెయ్యాలి అందుకు అందరూ కలసి రావాలని అన్నారు.జిల్లా మహాసభకు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.ఈకార్యక్రమంలో నాయకులు కుమారు అంజయ్య, శివరాజు, శివకుమార్, శ్రీను,గోపాల్, దుర్గయ్య, అంజయ్య, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు

# వైద్య సేవలను ప్రజలు మరింత విస్తృతంగా వినియోగించుకోవాలి...

గత 3 నెలలుగా గణనీయంగా మెరుగైన ప్రభుత్వ ఆసుపత్రుల పని తీరు...

జిల్లా ఆసుపత్రిని 150 పడకల విస్తరించేందుకు కృషి చేస్తున్నాం...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎమ్మెల్యే విజయరమణ రావు....





రామగుండం సెప్టెంబర్ 25 (జనం రిపోర్టర్) : జిల్లా ఆసుపత్రిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు రోగుల కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా కల్పించిన వసతులు, వైద్య సేవలను ప్రజలు మరింత విస్తృతంగా వినియోగించుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తెలిపారు. బుధవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పెద్దపల్లి జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి, మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి శస్త్ర చికిత్స విభాగం, పోలీస్ ఔట్ పోస్ట్, డెంటల్ విభాగంలో పరికరాలు, చిన్న పిల్లల వైద్య విభాగాలను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..పెద్దపల్లి ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో నేడు బుధవారం రోజున ప్రారంభించుకున్న నూతన పరికరాలు, విభాగాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే సూచించారు. ఆర్థోపెడిక్, కంటి శస్త్ర చికిత్స, డెంటల్ విభాగం, చిన్న పిల్లల వైద్య సదుపాయాలు అందుబాటులోకి తెచ్చామని, వీటిని ప్రజలు సంపూర్ణంగా వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. జిల్లా ఆసుపత్రిలో పోలీసు ఔట్ పోస్టు, కంటి శస్త్ర చికిత్స విభాగం, చిన్న పిల్లల వైద్య సదుపాయాలు, డెంటల్ పరికరాలు మొదలగు సేవలు కొత్తగా ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. గత 3 నెలలుగా జిల్లా ఆసుపత్రి, ఎంసిహెచ్ పనితీరు గణనీయంగా మెరుగైందని, ప్రసవాల సంఖ్య, ఆర్థోపెడిక్ శక్తుల చికిత్సలు, ఓపి సేవలు, డయాగ్నిస్టిక్ హబ్ ద్వారా పరీక్షల నిర్వహణ వంటివి పెరిగాయని, ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల విశ్వాసం బలపడుతుందని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. ఎంసిహెచ్ లో గర్భిణుల కోసం టిఫా స్కానింగ్ సేవలు అందుబాటులో ఉన్నాయని, అదే విధంగా జిల్లా ఆస్పత్రిలో ఆర్థోపెడిక్ విభాగంలో సంక్లిష్టమైన క్షత్రియ చికిత్సలు చేయడానికి సీనియర్ ఆర్థోపెడిక్ వైద్యులు ఉన్నారని, దంతాలకు కావిటి ఫీలింగ్, రూట్ కెనాల్ సర్జరీ నిర్వహణ జరుగుతుందని, కంటి శస్త్ర చికిత్సల పరికరాలు అందుబాటులోకి వచ్చాయని వీటిని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజలకు మెరుగైన చికిత్సలు అందించే దిశగా వైద్యులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించారని ఎమ్మెల్యే ప్రశంసించారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని 150 పడకల ఆసుపత్రికి పెంచేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఆసుపత్రిలోని పేషెంట్లకు మెరుగైన చికిత్సను అందించాలని, అలాగే ఆసుపత్రిలో పరిశుభ్రత విషయంలో జాగ్రత్తలు వహించాలని, ఆసుపత్రి సుపరిడెంట్ శ్రీధర్ కి ఎమ్మెల్యే విజయరమణ రావు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్.ఎం.ఓ డాక్టర్ రవీందర్, సంబంధిత వైద్య అధికారులు, పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంజాయి నిర్మూలన చర్యల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన సదస్సు

-య్యూటీజింగ్ ర్యాస్ డ్రైవింగ్ పాల్పడితే కఠిన చర్యలు

-సిఐ ఎన్ సన్యాసినాయుడు,ఎస్ఐ ఇ నరసింహ మూర్తి



రాజవొమ్మంగి,సెప్టెంబర్ 25 (జనం రిపోర్టర్) :అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక ఎం ఆర్ ఓ ఆఫీస్ ప్రక్కన ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో రాజవొమ్మంగి సిఐ ఎన్ సన్యాసినాయుడు ఎస్ఐ ఇ నరసింహ మూర్తి గంజాయి మాదకద్రవ్యాలు నిర్మూలన చర్యల్లో భాగంగా బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు వివరాలు ఇలా ఉన్నాయి అల్లూరి సీతారామరాజు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్ధర్ ఆదేశాలు మేరకు రంపచోడవరం అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జగదీశ్ హడహల్లి పర్యవేక్షణలో రాజవొమ్మంగి సిఐ ఎన్ సన్యాసినాయుడు,ఎస్ఐ ఇ నరసింహ మూర్తి, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని,విద్యార్థులతో గంజాయి,మాదకద్రవ్యాలు,మత్తు పదార్థాలు నిర్మూలన పై సిఐ మాట్లాడుతూ విద్యార్థులు ఎవరూ కూడా గంజాయి సేవించడం గానీ,రవాణా చేయడం గానీ,గంజాయి పండించడం గానీ చేయరాదని హెచ్చరించారు వీటి వల్ల కలిగే అనార్దాలు దుష్పరిణామాలుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు గంజాయికి సంబంధించిన ఎటువంటి సమాచారం తెలిసిన టోల్ ఫ్రీ నెంబర్ 9381123100 కు మరియు రాజవొమ్మంగి సిఐ 9440900764,ఎస్ఐ 9440900765 నెంబర్లకు సమాచారం అందించాలని తెలియజేశారు కాలేజీలో య్యూటీజింగ్ కు పాల్పడిన, విద్యార్థులు వాహనాలపై ర్యాస్ డ్రైవింగ్ చేసిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు అనంతరం విద్యార్థులతో గంజాయి నివారణ గూర్చి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాలేజీ ఉపాధ్యాయులు ,పోలీసు సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు

## శ్రీవారి దర్శనం పూర్వజన్మ సుకృతం

-తిరుమలలో అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు సురేష్ జన్మదిన వేడుకలు ఘనంగా..

-ఫౌండేషన్ సేవలు విస్తృతం చేస్తామన్న సురేష్..



బాపట్ల సెప్టెంబర్ 25 (జనం రిపోర్టర్) : అఖండ ఫౌండేషన్ సేవలను ప్రజలకు మరింత చేరువ కావాలని ఆ దేవదేవుని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేశ్ అన్నారు. తన పుట్టిన రోజు సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు, మిత్రులతో కలిసి బుధవారం తిరుమలలో స్వామి వారిని దర్శించుకున్నారు. అలాగే బాపట్ల పట్టణంలో నక్క వీరారెడ్డి, జనసేన నాయకులు ఆధ్వర్యంలో అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విన్నకోట సురేష్ జన్మదిన వేడుకలను తిరుమలలో ఘనంగా నిర్వహించారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ పుట్టిన రోజు వేళ తిరుమల వేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతమని పేర్కొన్నారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. అఖండ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని, వీటిని విస్తృతం చేస్తామని వెల్లడించారు. పట్టణంలో నా జన్మదినం పురస్కరించుకొని పలు ప్రాంతాల్లో జన్మదిన వేడుకలు నిర్వహించిన మిత్రులకు అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.. రాష్ట్రంలో వరదల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, వారికి సహకారం అందించడంతో తమ వంతు కృషి చేశామని చెప్పారు. ఆయన వెంట అఖండ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు జీవీఎల్ మోహన్ గౌడ్ , ప్రధాన కార్యదర్శి వంగపాటి శివ, కార్యదర్శులు మామిడాల రమేష్, పొట్నూరి బాలకృష్ణ, వెలగాల చెంచయ్య, సభ్యులు చేజర్ల సతీష్, గొర్ల ఆంజనేయులు, గోపీచంద్, పోకల శ్రీనివాసరావు, పవన్ కుమార్, గొర్ల ఆంజనేయులు, కర్పూరపు శ్రీనివాస్, పెనుమొచ్చ శివాజీ, పువ్వల కంఠ, పెరుమాళ్ళ సుధాకర్ రెడ్డి, పులిగడ్డ శ్యాంప్రసాద్, హుమేష్ గౌడ్, పంచాగ్నుల రామకృష్ణ, నాగరాజు, వెంకటేశ్వరరావు, కత్తి శ్రీనివాసరావు, తదితర సభ్యులు ఉన్నారు.

## దేవాలయం లో దొంగల చోరీ అదే దొంగలపై నిఘా పెట్టి పోలీసులకు పట్టించిన పూజారి...

ఆలయ పూజారి శ్రావణ్ ని సన్మానించిన భక్తులు....



రామగుండం సెప్టెంబర్ 25 (జనం రిపోర్టర్) : రామగుండం విద్యుత్ నగర్ భక్తంజనేయ స్వామి వారి దేవాలయం లో ఇటీవల దొంగలు పడి ఆభరణాలు దొంగలించబడినాయి. దీని పై ఆలయ ప్రధాన అర్చకులు ఆటూరి శ్రావణ్ పోలీసు లకు సమాచారం ఇచ్చి, అంతటితో ఆగకుండా అనుమానితులపై నిఘా పెట్టి ఆభరణాలను దొంగిలించిన వ్యక్తిని, ఆభరణాలను చాకచక్యంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రావణ్ పట్టుకుని పోలీసు లకు అప్పగించారు. ఈ మేరకు ఆటూరి శ్రావణ్ ని రామగుండం పట్టణ ఆంజనేయ స్వామి భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో చిరు సత్కారం చేయడం జరిగింది. ఇంకా పూర్తిస్థాయిలో ఆభరణాలు రికవరీ కాలేదు అని , రికవరీ అయ్యేవరకు దొంగలను వదిలే ప్రసక్తే లేదు అని పండితులు ఆటూరి శ్రావణ్ తెలిపారు. కాగా వెంకటేశ్వర స్వామి వారి దేవాలయ ప్రధాన అర్చకులు వానమామలై రామాచారి , అఖిల భారతీయా అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర సభ్యుడు జనగామ తిరుపతి, పండితుడు ఆటూరి శ్రావణ్ ని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎంతో బాధ్యత తో దొంగిలింప పడ్డ స్వామి వారి ఆభరణాలను పట్టుకోవడం గొప్ప విషయం అని అన్నారు. హిందు దేవాలయాల్లో దొంగతనాలు, దేవాలయాలపై దాడులు చేస్తూన్న వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేసారు. సంఘవిద్రోహక శక్తులు , అల్లరి మూఖలు హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఇలా చేస్తున్నారు అని మండిపడ్డారు. అలాగే తిరుపతి లడ్డులో చేసిన కల్తీ తో పాటు మనం దేవుని కొరకు ఏర్పాటు చేస్తున్న ఎన్నో వస్తువులు కల్తీకి గురి అవుతున్నాయి అని, వాటికోసం కూడా ప్రచారం చేసి కల్తీని నిర్మూలన చేసే విధంగా పోరాటం చేయవలసిన అవసరం ఉంది పేర్కొన్నారు.సనాతన ధర్మ పరిరక్షణ కొరకు ప్రతి హిందువు ముందు ఉండాలి అని వారు విజ్ఞప్తి చేశారు .

## వచ్చేనెల సింగరేణి కార్మికులకు లాభాల బోనస్ చెల్లింపు...!



రామగుండం సెప్టెంబర్ 25 (జనం రిపోర్టర్) : తెలంగాణ సింగరేణి కార్మికులకు ఇటీవల ప్రకటించిన 33 శాతం లాభాల వాటా బోనస్ ను వచ్చే నెల 9వ. తేదీన చెల్లించేందుకు యాజమా న్యం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. దీనిపై మంగళవారం సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆ సంస్థ డైరెక్టర్లు, అన్ని ఏరియాల జీఎంలు, కార్పోరేట్ జీఎంలతో వర్చువల్ విధానంలో సమీక్ష నిర్వహించి ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రివర్గ సభ్యులు, సింగరేణి సంస్థ 2023- 24 ఆర్థిక సంవత్సరంలో సాధించిన నికర లాభాలలో 33 శాతాన్ని, అనగా 796 కోట్ల రూపాయలను లాభాల వాటా బోనస్ గా ప్రకటించారు. సింగరేణి చరిత్ర లో ఇది అత్యధికం కావడం విశేషం సంస్థలో పనిచేస్తున్న సుమారు 42 వేల మంది అధికారులు, కార్మికులకు ఈ లాభాల వాటాను పంపిణీ చేయనున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో తాము పనిచేసిన పని దినాల సంఖ్య ను పరిగణనలోకి తీసుకొని లాభాల వాటా బోనస్ చెల్లిస్తారు. సగటున ఒక్కొక్కరు సుమారు లక్షా తొంభై వేల రూపాయల చొప్పున లాభాల వాటా బోనస్ ను పొందే అవకాశం ఉంది. అదేవిధంగా సింగరేణి లో పని చేస్తున్న దాదాపు 25 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులకు లాభాల వాటా బోనస్ చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా విధి విధానా లను రూపొందించాలని సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు. ముఖ్యంగా ఆర్థిక సంవత్స రంలో వివిధ కాంట్రాక్టర్ల వద్ద పనిచేసిన వారి వివరాలు,వారి సమాచారాన్ని పూర్తిగా సేకరించాలని, ఎటువంటి లోటుపాట్లు లేకుండా పండుగకు ముందే వారికి కూడా బోనస్ చెల్లింపు జరిగేలా చూడాలని స్పష్టం చేశారు.

## శ్రీ జగదంబ అమ్మవారి ఆలయ హుండీ లెక్కిపు



జీలుగుమిల్లి సెప్టెంబర్ 25 (జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా జీలుగుమిల్లి.. మండల కేంద్రంలోని కొలువై ఉన్న శ్రీ జగదాంబ అమ్మవారి ఆలయ హుండీ లెక్కింపు బుధవారం నిర్వహించారు. జంగారెడ్డిగూడెం గోకుల పారిజాత గిరి పర్యవేక్షణ అధికారి ఎం రాంబాబు. కార్యనిర్వహణాధికారి శర్మ ఆధ్వర్యంలో ఈ లెక్కింపు నిర్వహించారు. ఈ లెక్కింపు ద్వారా మూడు లక్షల 86 వేల 663 రూపాయలు ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము. బిజెపి మండల అధ్యక్షులు కొండపల్లి ప్రసాద్. టిడిపి సీనియర్ నాయకులు చిర్రి వెంకటేశ్వరరావు. కోలా మధు. కోరుకొండ జనార్దన్ రావు . కోరుకొండ కృష్ణ .కోలా ధర్మరాజు. ఆలయ అర్చకులు పురిగళ్ళ ప్రసాద్. ఎండోమెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హీ సేవా 2024 లో భాగంగా వ్యక్తి గత రక్షణ పరికరాలను ఉపయోగించుకోవడంపై నగర పాలక సంస్థ పారిశుద్ధ్య సిబ్బందికి అవగాహన కార్యక్రమం....



రామగుండం సెప్టెంబర్ 25 (జనం రిపోర్టర్) :స్వచ్చతా హీ సేవా 2024 కార్యక్రమంలో భాగంగా వ్యక్తి గత రక్షణ పరికరాలను ఉపయోగించుకోవడంపై, నగర పాలక సంస్థ పారిశుద్ధ్య సిబ్బందికి అవగాహన కల్పించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో వ్యక్తి గత రక్షణ పరికరాల ఆవశ్యకత , వాటిని వాడడంలో నిర్లక్ష్యం వహిస్తే సంక్రమించే వ్యాధుల గురించి "కామ్ ఫౌండేషన్" ప్రతినిధులు నగర పాలక సంస్థ పారిశుద్ధ్య సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాజలింగు , "కామ్ ఫౌండేషన్ " ప్రతినిధి చిన్ని కృష్ణ , సానిటరీ ఇన్స్పెక్టర్ సునీల్ , హెల్త్ అసిస్టెంట్ సునీల్ రాథోడ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ , నగర పాలక సంస్థ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.



## అమరచింత తహసిల్దార్ రమేష్ రెడ్డి బదిలీ



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 25 (జనం రిపోర్టర్) : అమరచింత మండల తహసిల్దార్ బి రమేష్ రెడ్డి బుధవారం వనపర్తి జిల్లా కేంద్రానికి బదిలీ అయ్యారు. తహసిల్దారుగా విధులు చేపట్టిన 56 రోజులకు ఆయన వనపర్తి జిల్లా కేంద్రానికి బదిలీ అయ్యారు. తహసిల్దారుగా విధులు నిర్వహించిన తనకు ఇక్కడి పట్టణ గ్రామాల ప్రజలు ఎంతో సహకరించాలని అదేవిధంగా రాజకీయ నాయకులు తనకు సహకరించారని రమేష్ రెడ్డి అన్నారు. ఈ మండలంలో పనిచేసినటువంటి తనకు ఇక్కడి ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఇక్కడ పనిచేసిన రోజులు తనకు ఇక్కడి జ్ఞాపకాలు గుర్తు ఉంటాయని రమేష్ రెడ్డి అన్నారు.

## వరద బాధితులకు ఆక్స్ ఫర్డ్ విద్యార్థులు యాజమాన్యం ఆర్థిక సహాయం



రేపల్లె సెప్టెంబర్ 25 (జనం రిపోర్టర్) :విద్యార్థి దశ నుండి ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం అలవాటు చేసుకోవడం అభినందనీయమని రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంపు ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు బుధవారం ఆయన స్వగృహంలో నగరం మండలానికి చెందిన ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థ విద్యార్థులు యాజమాన్యం కలసి సీఎం రిలీఫ్ ఫండ్ కు 50 వేల 555 రూపాయల చెక్కును విద్యార్థులు ఉపాధ్యాయులు అందజేశారు ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవగుణం అలవర్చిన యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. ఈ చిక్కును ముఖ్యమంత్రి సహాయనిధికి పంపడం జరుగుతుందని ఆయన తెలియజేశారు

## 28న. జాతీయ లోక్ అదాలత్ంక క్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి......

-లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుంది.....

-రాజీమార్గమే రాజామార్గం....

- పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్....



రామగుండం సెప్టెంబర్ 25 (జనం రిపోర్టర్) : రాజీమార్గం రాజమార్గమని, కక్షకారుణ్యాలతో ఏమీ సాధించలేమని, రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు బుదవారం పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఈ నెల 28వ. తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. రాజీపడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండ బుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గ మని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని ,కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్లు, పోలీస్ సిబ్బంది రాజీపడ్డ దగిన కేసులను లను గుర్తించి, ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## లడ్డు అపవిత్రతకు ప్రాయశ్చిత్తంగా ఉదయం 11 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు సంఘీభావ దీక్ష చేపట్టిన తుమ్మలపల్లి రమేష్..





కాకినాడ జిల్లా, జగ్గంపేట,సెప్టెంబర్ 25 (జనం రిపోర్టర్) :తిరుపతి లడ్డూ ప్రసాదంలో జరిగిన అపవిత్రం కారణంగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చేప్పటిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీబావంగా కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం జగ్గంపేట టౌన్ లో వెంకటేశ్వర ఆలయంలో జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు సంఘీభావ దీక్ష చేశారు. తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో 108 కొబ్బరికాయలు కొట్టి, లలితా పారాయణం పాటించి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ లడ్డు ప్రసాదం అపవిత్రం చేసిన అప్పటి వైసిపి ప్రభుత్వం పై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. తిరుమల వెంకటేశ్వర స్వామి నాటి పాలకులు చేసిన తప్పిదాన్ని మన్నించి ప్రజలందరినీ సుఖశాంతులతో కరుణించాలన్నారు... ఈ కార్యక్రమంలో సూరంపాలెం బాలు, కుంచే కోటి, ఉలిసి ఐరాజు, మాదారపు వీరబాబు, మరిసే రామకృష్ణ, తామరాడ ఎంపీటీసీ గోకేడ రాజా, రామవరం ఎంపీటీసీ దొడ్డ శ్రీను, మొగిలి గంగాధర్, గండేపల్లి దీపు, రామ్ రెడ్డి, సింహాద్రిపురం బాబ్జి, గంధం శ్రీను, నాగు,జనసేన నాయకులు పాల్గొన్నారు..

## పొన్నూరు22,23 వార్డుల్లో"ఇది మంచి ప్రభుత్వం".



పొన్నూరు సెప్టెంబర్ 25 (జనం రిపోర్టర్) : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం లోని 22 ,23 వార్డుల్లోని సచివాలయాల్లో బుధవారం" ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో



భాగంగా 100 రోజుల పాలనలో కూటమి ప్రభుత్వం తీసుకున్న ప్రజా సంక్షేమ నిర్ణయాలను పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు, సంఘం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ సూచనల మేరకు కూటమి శ్రేణులు సచివాలయ సిబ్బందితో కలిసి ప్రతి ఇంటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు తోటకూర నరేష్, నాయకులు, కార్యకర్తలు ప్రజలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సీపీఎం పెద్దపల్లి జిల్లా 3వ. మహాసభల ఆహ్వాన సంఘం ఏర్పాటు.....



రామగుండం సెప్టెంబర్ 25 (జనం రిపోర్టర్) : ఎన్టీపీసీ లో జరిగే సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయండి. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ భూపాల్ 2024 నవంబర్ 23,24 తేదీలలో ఎన్టీపీసీ జ్యోతి నగర్ లో నిర్వహించే సీపీఎం పెద్దపల్లి జిల్లా 3వ. మహాసభల ఆహ్వాన సంఘం ఎన్టీపీసీ జ్యోతి నగర్ శ్రీకృష్ణ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేయడమైనది.ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎ.ముత్యం రావు అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథులుగా హాజరైన ,సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ మాట్లాడుతూ కేంద్రంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కరించకుండా మతోన్మాద ఎజెండాను దేశంలో ముందుకు తీసుకువస్తూ, ఐక్యంగా ఉన్న ప్రజలను విడ గొట్టే ప్రయత్నాలు చేస్తున్నది ,భారత రాజ్యాంగాన్ని ,ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే కుట్రలు చేస్తున్నది.కార్మికులు పోరాడిసాదించుకున్న కార్మిక చట్టాలను మార్చి కార్మికులకు కట్టు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్లనూ తీసుకువచ్చింది. వీటన్నింటినీ కాపాడుకోవడం కోసం బలమైన ఐక్య పోరాటాలను నిర్వ హించాలి,అలాగే మన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాల అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నది. నిత్యం ప్రజా సమస్యలపై ప్రజల వెంటే ఉంది, ప్రజా సమస్యలపై పోరాడుతూ కార్మిక వర్గ పోరాటాలకు అండగా ఉంటున్న సీపీఎం పార్టీ పెద్దపల్లి జిల్లా మహాజభలు నవంబర్ 23,24 తేదీలలో ఎన్టీపీసీ జ్యోతి నగర్ లో నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. ఈ మహాసభల విజయవంతనికి, ప్రజలు ఆర్థిక ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆహ్వాన సంఘాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి వై. యాకయ్య ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా, వై .యాకయ్య, అధ్యక్షులుగా నాంసాని శంకర్, ప్రధాన కార్యదర్శిగా ఎం రామాచారి, కోశాధికారిగా బిక్షపతి లను నిర్ణయించడ మైయినది.కమిటీలో చీఫ్ ప్యాట్రెన్స్, ప్యాట్రే న్స్, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కమిటీ సభ్యులు గా జిల్లాలోని సిపిఎం పార్టీ నాయకత్వం అంతా ఉంటుంది. ఈ కార్యక్రమంలో వై. యాకయ్య, ఏ.ముత్యం రావు, ఏం రామాచారి, ఏ మహేశ్వరి, వి.కుమార్ స్వామి, ఎన్ శంకర్, జి లక్ష్మారెడ్డి, జి జ్యోతి, ఎస్ రవీందర్, కే అశోక్, ఎన్ బిక్షపతి, సిహెచ్ శైలజ, ఏ నర్సింగరావు, టి మల్లేష్, పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

– పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్.





జూలపల్లి, సెప్టెంబర్ 25 (జనం రిపోర్టర్) : జూలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మరియు పెద్దపల్లి జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు పొట్టాల మల్లేశం తల్లి మల్లమ్మ, దారవేణి మహేందర్ తండ్రి మల్లయ్య ఇటీవలే మృతి చెందగా విషయం తెలుసుకున్న రఘువీర్ సింగ్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దూళికట్ట సింగిల్ విండో చైర్మన్ వేణుగోపాల్ రావు, నాయకులు బండి రాజిరెడ్డి, మేర శ్రీనివాస్, పొలగాని సతీష్, ఎండీ అంకూస్, బొప్పనపల్లి చంద్రయ్య, బొప్పనపల్లి మల్లేశం, గుంటి శంకర్, గంగిపల్లి మల్లయ్య, ఎండీ అసిఫ్ మరియు తదితరులు ఉన్నారు.

## కార్తికేయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఉచిత మెగా వైద్య శిబిరం




కాకినాడ జిల్లా, జగ్గంపేట, సెప్టెంబర్ 25 (జనం రిపోర్టర్) : స్థానిక రాజమండ్రి రోడ్ లో గల కార్తికేయ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ వారు మూడో వార్షికోత్సవం పురస్కరించుకుని ఉచిత మెగా వైద్య శిబిరం ఈనెల 26వ తేదీ గురువారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని హాస్పిటల్ తెలియజేశారు. పరిసర ప్రాంత ప్రజలందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. మా హాస్పిటల్ నందు " ఎన్టీఆర్ వైద్య సేవ" కూడా అందుబాటులో ఉందని తెలియజేశారు.

## పెదకాకాని శివాలయంలో అన్ని ఆర్జిత సేవలు రద్దు.




పొన్నూరు సెప్టెంబర్ 25 (జనం రిపోర్టర్) :గుంటూరు జిల్లా పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానము నందు ఈనెల 29 ఆదివారము నుండి వచ్చేనెల.1 తేదీ మంగళవారము వరకు జరగు పవిత్రోత్సవముల సందర్భముగా దేవస్థానం నందు శ్రీ స్వామి, అమ్మవార్లకు జరుగు ఆర్జిత సేవలు అన్నియు, రాహుకేతు పూజలు, నవగ్రహపూజలు, రుద్ర,చండీ హోమములు, అభిషేకములు, కుంకుమార్చనలు, శాంతి కళ్యాణములు అన్ని సేవలు నిలుపుదల చేసినట్లు ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ తెలిపారు.తిరిగి 02.10.2024 బుధవారం అమావాస్య సందర్భముగా ఉదయం గం. 6:00 నుండి రాహుకేతు పూజలు, శ్రీ స్వామి, అమ్మవార్లకు నిత్య కైంకర్యములు మరియు అన్ని ఆర్జిత సేవలు యథావిధిగా భక్తులకు అందుబాటులో ఉండునని తెలిపారు. కావున భక్తులు సదరు విషయము గ్రహించి దేవస్థాన అధికారులకు సహకరించవలసినదిగా విజ్ఞప్తి చేయటమైనది. దేవస్థానము నందు వాహనపూజలు, అన్నప్రాసనలు చేసుకొను ఆవకాశం ఉన్నదని తెలిపారు.

## మంత్రి అనుచరుల మాజీ ఎమ్మెల్యే అనుచరులు కోసమే క్యూ న్యూస్ బ్లాక్ మెయిల్ చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

డా జాడి రామరాజు నేత



సెప్టెంబర్ 25 (జనం రిపోర్టర్) : సెప్టెంబర్ 25 బుధవారం రోజున ఏటూరునాగారం మండల కేంద్రం లో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ క్యూ న్యూస్ జన్మస్థానమే బ్లాక్ మెయిల్ చెయ్యడం మని అన్నారు అదేవిదంగా పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి అనుచరులు తెరాస నాయకులను కాపుడుకోవడం కోసం దూసుకు వెళ్తు క్యూన్యూస్ సిబ్బంది దళిత బంద్ కొసం డబ్బులు వసూల్ చేసిన మంత్రి మరియు మాజీ ఎమ్మెల్యే అనుచరులు సతీష్ రవీందర్ రెడ్డి భాస్కర్ శ్రీనివాస్ చంద్రయ్య



లక్ష్మణ్ చిరంజీవి శ్రీనివాస్ ఏటూరునాగారం కాంగ్రెస్ తెరాస నాయకులను వెనుకోసుకొని వస్తూనే ప్రశ్నించే వారినే బ్లాక్ మెయిల్ చెయ్యడం కోసం మా చుట్టాల బంధువుల ఇండ్లలోకి మంత్రి అనుచరులు వెళ్లడం కాదు దళిత బంద్ కోసం తీసుకున్న తెరాస కాంగ్రెస్ నాయకుల నుండి ఎవ్వరి డబ్బులు వారికీ ఇంపించాలని అన్నారు అదేవిదంగా ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలను తప్పు తోవ పట్టించి దళిత బంద్ కోపం తీసుకున్నా డబ్బులు ఇవ్వని యెడల నిరసన కార్యక్రమం దళిత బంద్ బాధితులతో ధర్నాలు చేసే వరకు తీసుకొని రాకుండా మంత్రి కానీ మాజీ ఎమ్మెల్యే చూసుకోవాలని అదే విదంగా క్యూ న్యూస్ యాజమాన్యం కు చిత్త శుద్ధి ఉంటే సతీష్ రవీందర్ రెడ్డి లను పట్టుకొని ప్రజలదగ్గరకు తీసుకొచ్చి నిజాయితీ నిరూపించుకోవాలని అన్నారు

## వ్యవసాయం లావసాటిగా చేయడం ఎలా అనేది పొలం పిలుస్తుంది రా కార్యక్రమం



రేపల్లె సెప్టెంబర్ 25 (జనం రిపోర్టర్) : రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగించటమే పొలంబడి యొక్క ఉద్దేశమని వ్యవసాయ శాఖ అధికారి ఆర్ విజయ్ బాబు అన్నారు. బుధవారం మండలంలోని పేటేరు1 పేటేరు 2 మరియు మొర్లవారి పాలెం రైతు భరోసా కేంద్రాల వద్ద పంట పొలాల వద్ద రైతులకు పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా విజయబాబు మాట్లాడుతూ చీడ పీ డలు వచ్చినప్పుడు రైతు భరోసా కేంద్రాల వద్ద వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి తగిన విధంగా పురుగుమందును పిచికారి చేసుకోవాలన్నారు వరి పంట పొలాల్లో ఎక్కువ యూరియాను వాడవద్దని తెలియజేశారు. ప్రతి ఒక్క రైతు ప్రకృతి వ్యవసాయం పైన ప్రత్యేక శ్రద్ధ చూపిస్తే అధిక దిగుబడులు తక్కువ ఖర్చుతో సాధించవచ్చునని ఆయన రైతులకు తెలియజేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమ మంగళవారాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరుగుతుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ పుష్పకుమారి ప్రభాకరరావు వీఆర్వో సర్వర్ రైతులు డివి ధనుంజయ్ రావు దశరథ రామయ్య పలువురు రైతులు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు

## డ్రైనేజీలు లేక ఇబ్బందులు పడుతున్న ఇందిరా కాలనీ వాసులు



రేపల్లెసెప్టెంబర్ 25 (జనం రిపోర్టర్) : మండలంలోని పేటేరు ఇందిరా ఎస్సీ కాలనీలో డ్రైనేజీలు లేక చిన్న వర్షం వచ్చిన గృహాల్లోకి నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండల టిడిపి కార్యదర్శి పుసులూరు కోటేశ్వరరావు అన్నారు మంగళవారం రాత్రి మండలంలో ఏడు సెంటీమీటర్ల వర్షం కొరియడంతో లో తొట్టి ప్రాంతాలు జలమయమయ్యాయి మండలంలోని పేటేరు ఇందిరా ఎస్సీ కాలనీలో మోకాళ్ళ లోతు నీళ్లు నిలవడంతో గృహాల్లోకి నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అక్కడ ప్రజలు వాపోతున్నారు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కాలనీవాసులకు డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి ఆదుకోవాలని గృహాల్లో చేరిన నీటిని తొలగించాలని వారు కోరారు

## అభివృద్ధే ధ్యేయంగా వంద రోజుల పాకన కార్యక్రమం లో కూటమి నాయకులు..



కాకినాడ జిల్లా, గండేపల్లి, సెప్టెంబర్ 25 (జనం రిపోర్టర్) : గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామంలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం పంచాయతీ కార్యాలయం ఆవరణలో జరిగింది. సర్పంచ్ మారిశెట్టి గంగాభవాని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా రావాల్సి ఉండగా ఏలేరు వరద ఉధృతంగా ప్రవహించడంతో అక్కడికి వెళ్లారు. మరో అతిథిగా జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, విశిష్ట అతిథులుగా రాష్ట్ర టిడిపి కార్యదర్శిలు కోర్పు లచ్చయ్య దొర, ఎస్వీఎస్ అప్పలరాజు, గండేపల్లి వైస్ ఎంపీపీ, కుంచె రాజా, గండేపల్లి, జగ్గంపేట పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, టిడిపి నాయకులు పోసిన బాబురావు, యువత అధ్యక్షులు కుంచే రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సారధ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఈ వంద రోజులు ప్రజా సంక్షేమం,అభివృద్ధే ధ్యేయంగా పని చేశామని చెప్పారు.హామీ మేరకు ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి నాలుగు వేల రూపాయలు పింఛను ఇచ్చామని తెలిపారు.డీఎస్సీ అభ్యర్థుల కోసం పదహారు వేలకు పైగా ఖాళీలను భర్తీ చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మొదటి సంతకం చేశారని గుర్తుచేశారు.ఇటీవల విజయవాడలో వచ్చిన వరదలో నష్టపోయిన బాధితులకు గత చరిత్రలో లేని విధంగా పరిహారం ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.పంచాయితీ రాజ్ శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ అధికారం చేపట్టిన వందరోజుల పాలనలో గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన పంచాయతీలకు పూర్వపు వైభవం వచ్చేలా కృషి చేస్తున్నారని ఎన్డీఏ నాయకులు అన్నారు.అంతకుముందు గ్రామంలో జరిగిన స్వచ్ఛత హీ సేవా కార్యక్రమలో వారు పాల్గొని పారిశుధ్య కార్మికులతో కలిసి గ్రామాన్ని శుభ్రం చేసి,మొక్కలు నాటారు. పొలం పిలుస్తుంది పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి పాలకుర్తి ఆదినారాయణ, మాజీ జెడ్పిటిసి యర్రంశెట్టి బాబ్జి, గ్రామ ఉపసర్పంచ్ సూరంపాలెం బాలు, నల్లాల శివ,కుంచే కోటి, గల్లా కృష్ణ మండలంలోని ఎమ్మార్వో ఎండిఓ ,వ్యవసాయ అధికారులు, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ బర్ధన్ పోరాట జీవితం స్ఫూర్తిదాయకం: సిపిఐ



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 25 (జనం రిపోర్టర్) : సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏబీ బర్ధన్ పోరాట జీవితం స్ఫూర్తిదాయకమని సిపిఐ, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు, జిల్లా నేతలు అన్నారు.ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కె.శ్రీరామ్, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. కళావతమ్మ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, సిపిఐ పట్టణ కార్యదర్శి జె.రమేష్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి శ్రీహరి, ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాలకృష్ణ అన్నారు. బుధవారం వనపర్తి సిపిఐ ఆఫీస్ లో కామ్రేడ్ ఏబీ బర్ధన్ జయంతి ఉత్సవాలను సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి, పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మహారాష్ట్ర నాగపూర్ లో జన్మించిన ఆయన విద్యార్థి దశ నుంచే రాజకీయాలకు ఆకర్షితులై కమ్యూనిస్టు పార్టీలో చేరారు అన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా అభ్యర్థిగా పోటీ చేసి గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టారన్నారు. అసెంబ్లీలో పేదలు, కార్మికులు,రైతుల గొంతుక అయ్యారన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శిగా సిపిఐ సరైన దిశలో నడిపించారని, త్వరలో సిపిఐ వందేళ్ళ ఆవిర్భావ దినం జరుపుకోబోతోందన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా తో ఆయనకు అనుబంధం ఉందన్నారు. ప్రజా పోరాటాలు, ఉద్యమాల్లో 20 సార్లు అరెస్ట్ అయ్యారని, నాలుగేళ్లు జైలు శిక్ష అనుభవించారని, రెండేళ్లు అజ్ఞాత జీవితం గడిపిన పోరాటయోధుడు వర్ధన్ అని కొనియాడారు. ఆయన నిరాడంబర అందరికీ ఆదర్శప్రాయమన్నారు. ఆయన మరణించిన రోజు ఐదు జతల బట్టలు, రెండు జతల బూట్లు, 150 పుస్తకాలు మాత్రమే ఉన్నాయన్నారు. కమ్యూనిస్టుగా ఆయన ఆదర్శ జీవితం అందరికీ మార్గదర్శకం కావాలన్నారు. సిపిఐ, ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు చంద్రయ్య,కళావతమ్మ, శ్రీరామ్, రమేష్, శ్రీహరి, గోపాలకృష్ణ, సీఎన్ శెట్టికుతుబ్, ఎత్తం మహేష్, విష్ణు, చందు, తదితరులు పాల్గొన్నారు.

## 10 లక్షల విలువచేసే రేషన్ బియ్యం పట్టివేత.



పొన్నూరుసెప్టెంబర్ 25 (జనం రిపోర్టర్) : బాపట్ల నుంచి రేషన్ బియ్యం లోడుతో వస్తున్న లారీని బుధవారం పొన్నూరు రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రూరల్ ఎస్ఐ కిరణ్ కుమార్ కథనం ప్రకారం బాపట్ల వైపు నుంచి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం లారీని ముందస్తు సమాచారంతో చింతలపూడి దగ్గర మాటు వేసామన్నారు. సుమారు10లక్షల విలువచేసే రేషన్ బియ్యం,లారీని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలు సేకరిస్తున్నామన్నారు.

## ఎంపీడీవో గా శోభారాణి బాధ్యతలు స్వీకరణ



రేపల్లె సెప్టెంబర్ 25 (జనం రిపోర్టర్) : ప్రభుత్వ నిబంధనల ప్రకారం మండలాన్ని అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తామని ఎంపీడీవో శోభారాణి అన్నారు బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆ మాట్లాడుతూ ఈ మండలంలో 2014 నుండి 2019 వరకు ఎంపీడీవో గా పని చేశానని ఈ మండలమంతా సుపరిచిత మన్నారు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చెరువు చేస్తూ మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా ఎంపీడీవోను కలిసేందుకు రాగా వారిని సాధారణంగా ఆహ్వానించారు

## కాకుమానులో పోషకాహార మహోత్సవాలు



కాకుమాను సెప్టెంబర్ 25 (జనం రిపోర్టర్) : మండల కేంద్రం కాకుమాను ఎస్సీ -1 అంగన్వాడి కేంద్రము నందు బుధవారం పోషకాహార మహోత్సవాల ప్రాముఖ్యతపై కాకుమాను ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ పి. వెంకాయమ్మ గర్భిణీలు, తల్లులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భవతి అని తెలిసిన 1000 రోజులు వరకు గర్భిణీలు తీసుకోవలసిన జాగ్రత్తలు, పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. అదేవిధంగా గర్భిణీలు సకాలంలో వ్యాక్సిన్ తీసుకోవాలని వాక్సిన్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో కిసోరీ బాలికలు ,అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వాలంటీర్లు, ఏఎన్ఎంలు, గర్భిణీ స్త్రీలు, తల్లులు, ఆయాలు పాల్గొన్నారు.

